ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ బుధవారం, 05 జూన్ 2024 సంపుటి: 17 సంచిక: 33 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , వైశాఖ మాసము , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : సిద్ధి యోగము , ఫలితము: ధనప్రాప్తి , దైవ దర్శనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం విజయాలతోపాటు అనేక ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నాం లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్,జూన్4: లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి మిగతా 2లో..

నీట్ యూజీ తుది ఆన్సర్ 'కీ' విడుదల

న్యూఢిల్లీ,జూన్4: దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5వ తేదీన నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాల వెల్లడికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సమాయత్తమవుతోంది. ఈ పరీక్షకు దేశ మిగతా 2లో..

మూడోసారి అధికారం కమలదళానిదే!

సీట్లు తగ్గినా.. అధిక్యం దిశలో ఎన్డీయే..!

300 మార్క్ సీట్లలో ఆధిక్యం

- పలు రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా బీజేపీ
- గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం
- రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు
- బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ
- 29 స్థానాల్లో ఎన్‌డిఎ కూటమికి అవకాశాలు
- ఒడిశాలో ముగిసిన నవీన్ పట్నాయక్ శకం
- బీజేడీ ప్రభుత్వానికి బీజేపీ చెక్
- నవీన్ డబుల్ హ్యాట్రిక్ ఆశలకు బ్రేక్
- ఫలితాల సరళిలో వెనుకంజలో బీజేడీ
- స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ అడుగులు
- యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు..
- గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి
- 35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు

న్యూఢిల్లీ,జూన్4: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే హ్యాట్రిక్ దిశగా దూసుకెళ్తోంది. 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ఎన్డీయే.. 300 మార్క్ సీట్లలో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో దాదాపు క్లీన్ స్వీప్ దిశగా సాగుతోంది. యూపీ, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ లాంటి పెద్ద రాష్ట్రాల్లో నెక్ టు నెక్ ఫైట్ నడుస్తోంది. దేశం లోనే అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇండియా కూటమి హవా కొనసాగుతోంది. అక్కడి 80 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కూటమి కైవసం చేసుకోబోతుంది.. ఇప్పటికే 40కి పైగా స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యం కనబరుస్తోండగా.. బీజేపీ 36 స్థానాల్లో మాత్రమే లీడింగ్ లో ఉంది. గత ఎన్నికల్లో 62 స్థానాలు ఈ రాష్ట్రం లోనే గెలిచిన బీజేపీకి, మిగతా 2లో..

వారణాసిలో మోడీ ఘన విజయం

అజయ్ రాయ్‌పై లక్షన్నర ఓట్ల మెజార్టీతో గెలుపు

అమేథీలో ఓడిన స్మృతి ఇరానీ

కిశోరీలాల్ శర్మను అభినందించిన ప్రియాంక

ఢిల్లీలో ఏడు సీట్లు బిజెపి వశం

సత్తా చాటలేకపోయిన ఆప్

వారణాసి,జూన్4: వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై లక్షన్నర ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు మొదలైనప్పుడు మోదీ మిగతా 2లో..

తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

అందుకోని డబుల్ డిజిట్ టార్గెట్..

14 సీట్లు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం

- 8సీట్లతో సరిపెట్టుకోనున్న హస్తం
- కాంగ్రెస్, బీజేపీ మధ్య టఫ్ ఫైట్
- తన సీటును దక్కించుకున్న ఎంఐఎం
- మాధవీలతపై అసదుద్దీన్ ఘన విజయం..
- వరుసగా 5సార్లు గెలిచిన రికార్డు
- లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఘోర పరాజయం
- సొంత జిల్లాలో సిఎం రేవంత్‌కు ఝలక్
- ఓటమి దిశగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్
- గెలుపు ఖాయం చేసుకున్న డికె అరుణ
- నిజామాబాద్‌లో అర్వింద్ విజయం
- జీవన్ రెడ్డిపై 1.13లక్షలకు పైగా ఓట్లతో గెలుపు

హైదరాబాద్,జూన్4: తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి మిగతా స్టేట్ రౌండప్ లో

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం

బీఆర్ఎస్ అభ్యర్థిపై 9,725 ఓట్లతో శ్రీగణేష్ గెలుపు

హైదరాబాద్,జూన్4: కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణెళిష్ విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితపై 9,725 ఓట్లతో శ్రీ గణెళిష్ ఘన విజయం సాధించారు. కాగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో 2023లో జరిగిన ఎన్నికల్లో ఆయన పెద్ద కుమార్తె లాస్య నందిత బీఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. దీంతో బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీగణెళిశ్ తరవాత కాంగ్రెస్‌లో చేరి గెలిచారు.

రెండు చోట్లా రాహుల్ మార్క్

వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీలో భారీ మెజారిటీ

దేశవ్యాప్తంగా పుంజుకున్న ఇండియా కూటమి

గతంకంటే ఎక్కవ సీట్లలో గెలుపు దిశగా అడుగులు

మోడీ 400 సీట్ల ఆశలకు గండి

న్యూఢిల్లీ,జూన్4: దేశంలో సార్వత్రిక ఎన్నికల సరళిని చూస్తుంటే బీజేపీకి అనుకున్న స్థాయిలో మెజారిటీ రాదని స్పష్టమవుతోంది. అయితే అనూహ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను పోటీచేసిన రెండు స్థానాలలోనూ అన్ని రౌండ్లలోనూ స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తున్నారు. రాహుల్ పోటీ చేస్తున్న వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీ (యూపీ) లోక్ సభ స్థానాలలో రాహుల్ గాంధీ దూసుకుపోతున్నారు. అధికార పక్షం నేతలు రాహుల్ గాంధీని రాజకీయ పరిణితి లేని నేతగా జమకట్టి పప్పు అంటూ గేలిచేసినా ఇప్పటివరకూ ప్రజల పక్షాన తన గళం వినిపిస్తూ ఎంతో సంయమనం పాటిస్తూ వస్తున్నారు రాహుల్ గాంధీ. పైగా దేశవ్యాప్తంగా రాహుల్ చేపట్టిన జోడో యాత్ర సత్ఫలితాలను ఇస్తోంది. ఈ ఎన్నికలలో తనకు ఎదురే లేదని ఊహించిన ఎన్డీఏ కూడమికి ఇండియా కూటమి అనూహ్య రీతిలో బలం పుంజుకుంది. ప్రధాని మోదీ ప్రతి ఎన్నికల సభలలో చేసిన ప్రసంగాల కన్నా రాహుల్ ప్రసంగాలనే ఎక్కువగా ప్రజలు గమనిస్తున్నారని మిగతా 2లో..

బెంగాల్‌లో మమతా బెనర్జీదే హవా

బీజేపీ హవాకు దీదీ అడ్డుకట్ట

ఏకపక్షంగా దూసుకుపోతున్న తృణమూల్ కాంగ్రెస్

న్యూఢిల్లీ,జూన్4: పశ్చిమ బెంగాల్‌లో దీదీ హవా కొనసాగుతున్నది. స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా సింగిల్ హ్యాండ్‌తో తడాఖా చూపిస్తా అన్నట్టుగా తృణమూల్ కాంగ్రెస్ దూసుకుపోతున్నది. మూడొంతుల సీట్లల్లో ఆధిక్యత కనబరుస్తున్నది.

మిగతా 12లో..

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు కేసీఆర్ శుభాకాంక్షలు 12 లో

నన్ను ఓడించాలని కుట్ర చేస్తే... కేసీఆర్ అడ్రస్ గల్లంతైంది

- కరీంనగర్ ప్రజలు దమ్మేందో చూపారు
- 6 గ్యారంటీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ అంతు చూస్తాం
- కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా...
- మోదీహవాతోనే ఇంతటి మెజారిటీ దక్కింది
- కాంగ్రెస్ విష ప్రచారంతోనే దేశవ్యాప్తంగా బీజేపీ మెజారిటీ తగ్గింది

ఎన్నికల ఫలితాల అనంతరం బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్4(: కరీంనగర్ ప్రజలు నన్ను ఆశీర్వదించారు కేసీఆర్ మాత్రం' ఓడించాలని పిలుపునిచ్చిండు... ఏమైంది.. అందరూ ఏకమై నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కేసీఆర్ అడ్రస్సే గల్లంతు చేశారు"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. తనను ఓడించేందుకు ఒక వర్గం ఓట్లను ఏకం చేయాలనుకున్న కేసీఆర్, కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి కరీంనగర్ ప్రజల దమ్ము చూపారని కొనియాడారు... కరీంనగర్ ప్రజలకు మిగతా 12లో..

ఎపి ప్రజల విస్పష్ట తీర్పు

టిడిపి కూటమికి అధికారం కట్టబెట్టిన ప్రజలు

- వైకాపాకు పత్రిపక్ష మోదా కూడా కట్టబెట్టని ఓటర్లు
- ఓటమి పాలయిన వైకాపా మంత్రులు
- రాయలసీమలోనూ సత్తా చాటిన టిడిపి
- 21 స్థానాల్లో పోటీ చేసి అన్నింటా గెలిచిన జనసేన
- పొత్తులతో లాభపడ్డ బిజెపి నేతలు
- 9న ప్రమాణానికి చంద్రబాబు ఏర్పాట్లు
- ప్రభుత్వం ఏర్పాటుపై పవన్ కళ్యాణ్‌తో చర్చలు

అమరావతి,జూన్4(: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు విస్పష్టమైన తీర్పును ప్రకటించారు. విపక్ష టిడిపికి సంపూర్ణ మెజార్టీ సాధించింది. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టిడిపి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇకపోతే అధికార వైకాపాను మిగతా 12లో..

కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

కేవలం 15 నిమిషాల్లో రూ.14 లక్షల కోట్లు ఆవిరి

ఒక్కరోజులో రూ. 30 లక్షల కోట్ల సంపద ఆవిరి

6000 పాయింట్లు పైగా నష్టపోయిన సెన్సెక్స్

1379 పాయింట్లు మేర నష్టపోయిన నిఫ్టీ



న్యూఢిల్లీ,జూన్4: దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆశించిన దానికంటే బీజేపీ ప్రభుత్వం సీట్లు రాకపోవడంతో ఆ సెంటిమెంట్ ఆధారంగా చేసుకుని దేశీయ స్టాక్ మార్కెట్లలో రక్తపాతం ఏర్పడింది. ఏ కంపెనీ సూచి చూసిన నష్టాల్లోనే కొనసాగింది. బేర్ దెబ్బకు ఇన్వెస్టర్లు విలవిలాడిపోయారు. దలాల్ స్ట్రీట్ చరిత్రలోనే అతిపెద్ద నష్టాలు నమోదు అయిన రోజుగా రికార్డ్ సృష్టించారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఇన్వెస్టర్ల సంపద ఒక్కరోజులోనే ఏకంగా 30 లక్షల కోట్ల రూపాయలు తుడిచిపెట్టుకుపోయింది. అయితే బీజేపీ కి మెజారిటీ ఆధిక్యత ఉన్నప్పటికీ మార్కెట్లో ఎందుకు పడ్డాయోన్న విషయాన్ని పై ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఉదయం నుంచి బేర్ గుప్పెట్లోకి వెళ్లిన స్టాక్ సూచీలు.. ఆ తర్వాత ఏ పరిస్థితుల్లో కూడా కోలుకోలేదు. దీంతో ఒకానొక దశలో 6000 పాయింట్లు పైగా నష్టపోయిన సెన్సెక్స్ 70,234 వద్ద కనిష్ట స్థాయికి చేరుకుంది. అయితే ఆ తర్వాత మళ్లీ మార్కెట్లో పుంజుకొని మార్కెట్ నుంచి సమయానికి 4390 పాయింట్ల నష్టంతో 72 079 వద్ద ముగిసింది. ఇక మరోవైపు నిఫ్టీ 50లో దాదాపు 1379 పాయింట్లు మేర నష్టపోయి 21,884 పాయింట్లు వద్ద నిలిచింది. లాభపడిన సూచీల విషయానికి వస్తే.. హెచ్‌యూఎల్, మిగతా 12లో..

సంపాదకీయం

మోడీ నాయకత్వానికి సవాల్‌గా ఫలితాల తీరు !

దేశ సార్వత్రిక ఎన్నికల్లో వెలువడుతున్న ఫలితాలు పరిశీలిస్తే...మోడీకి కౌంట్‌డౌన్ మొదలయ్యిందనే చెప్పాలి. ఎన్‌డిఎ కూటమికి ఇండియా కూటిమి గట్టి పోటీని ఇచ్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలకు మించి ఇండియా కూటమి విజయం సాధించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎన్‌డిఎ కూటమి మొత్తం కలిస్తేనే బొటాబొటి మెజార్టీ సాధించేలా ఉంది. బిజెపి మ్యాజిక్ ఫిగర్ దాటడం లేదు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఎన్డీఎ పక్షాలు మోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తాయా.. అంటూ దేశంలో పెద్ద ఎత్తున అప్పుడే చర్చ మొదలయ్యింది. బిజెపిలో కూడా మోడీ నాయకత్వంపై ఇప్పటికీ తీవ్ర అసంతృప్తితో ఉన్నవారు కూడా ఈ చర్చను ఆహ్వానిస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ను కూడా పక్కన పెట్టి మోడీ పదేళ్లుగా రాజ్యం ఏలారు. అందువల్ల ఆర్‌ఎస్‌ఎస్ కూడా రంగంఓలకి దిగే అవకాశం లేకపోలేదు. నిజానికి పదేళ్ల యాపిఎ పాలనతో విసిగిపోయిన ప్రజలు బిజెపికి ఓటేసే సమయం లో మోడీ అనే నేత తెరపైకి వచ్చారు. అప్పుడు అద్వానీని నాయకుడిగా ప్రకటించినా బిజెపి గెలిచేది. అద్వానీకి అదృష్టం లేకపోవడంతో పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. 2014లో మోడీ విజయం సాధించాక, 2019లో మాత్రం తన ఛరిష్మాతో గట్టెక్కించారు. 2024లో 400 సీట్ల లక్ష్యంతో మోడీ ద్వయం తమకు తిరుగులేదన్న రీతిలో ముందుకు పోయింది. అయితే పరిస్థితులు అలాగే కనిపించాయి. బలమైన ప్రతిపక్షం లేదన్న వాదన కనిపించింది. కానీ ప్రజలు మోడీ ఏకపక్ష నియంతృత్వంపై విసిగెత్తి ఉన్నారని అర్థం అవుతోంది. ఆర్థిక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, ఏకపక్ష నిర్ణయాలపై ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ఇప్పుడు మెల్లగా ఎన్నికల ఫలితాల్లో కనిపిస్తోంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కక పోయినా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో విజయంతో మోడీ ద్వయానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. నిజానికి చెప్పాలంటే సమస్యలపై మోడీ నాయకత్వం ఏనాడూ చర్చించలేదు. కేవలం ఆర్టికల్ 370 రద్దు, రామాలయం నిర్మాణం, సిసిఎ అమలు, ట్రిబుల్ తల్లాక్ రద్దు వంటివి హైలెట్ చేస్తూ ప్రచారం సాగించారు. నిజానికి ఇవి చేయాల్సిన పనులే అయినా పేదలకు కూడు పెట్టవని మోడీ ద్వయం గుర్తించ లేకపోయింది. ఇకపోతే రాహుల్‌ను కేసులో ఇరికించి అరెస్ట్ చేయించడం, ఇంటిని ఖాళీ చేయించడం, విపక్ష నేతలనే టార్గెట్ చేస్తూ కేసులు పెట్టి జైలుకు పంపించడం, ఇడి, ఐటి కేసులు అన్నీ కక్షసాధింపు ధోరణిలో సాగాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం కూడా ప్రజలకు నచ్చలేదనే చెప్పాలి. మహారాష్ట్రలో షిండేను ప్రోత్సహించి, శివసేనను దెబ్బతీయాలని చూశారు. ఇవన్నీ కూడా నిజానికి ఒరిజినల్ బిజెపి ఎజెండాలో లేవు. అందుకే ప్రజలు సమయం కోసం చూశారని అనిపిస్తోంది.ఇవన్నీ కూడా ప్రజల మదిలో మెదులుతూనే ఉన్నాయి. పదేళ్లలో ఫలితం కానరాలేదని గుర్తించారు. అందుకే ప్రజలు కూడా తమ సమస్యలపై ఆలోచన చేసి ఓటేశారని అనిపిస్తోంది. కాకపోతే కాంగ్రెస్ కూటమికి పూర్తి మెజార్టీ కల్పించ లేకపోయారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు ఇండియా కూటమి గట్టి పోటీని ఇస్తోంది. ఎంతగా అంటే ఓ దశలో వారణాసిలో ప్రధాని మోదీ వెనుకంజలో ఉన్నారని వార్తలు వచ్చాయి. మోదీకి పోటీగా బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్ ఆధిక్యం ప్రదర్శించారు. అయితే మళ్లీ మోడీ ముందంజలోకి వచ్చారనుకోండి. గాంధీనగర్‌లో అమిత్ షా భారీ మెజార్టీతో గెలిస్తే... పోటీ చేసిన వయనాడ్, రాయబరేలీల్లో రాహుల్ విజయ దిశగా సాగారు.అమేథీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ వెనకబడ్డారు.యూపి, మహారాష్ట్రల్లో ఎన్‌డిఎ కూటమి ఆశించిన సీట్లు సాధించలేదు. ఇకపోతే ఫలితాల కారణంగా స్టాక్ మార్కెట్లు ఎప్పుడూ ఒడిదుడుకులకు లోనవుతాయి. ఈ క్రమంలో దేశీయ స్టాక్ మార్కెట్లు దెబ్బకు కుదేలయ్యాయి. సెన్సెక్స్ 1900 పాయింట్లు నష్టపోయి.. కొనసాగుతుండగా.. నిఫ్టీ 600 పాయింట్లు నష్టపోయాయి. యూపీలో లోక్ సభ ఫలితాలు సంచలనంగా మారుతున్నాయి. ఎస్పీ భారీ ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఎస్పీ.. బీజేపీ మధ్య గట్టి పోటీ కొనసాగుతోంది.. ఎన్డీఏ 290 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతుండగా.. ఇండియా కూటమి 220 సీట్లలో లీడ్ లో ఉన్నాయి. కోయంబత్తూరులో బీజేపీ అధ్యక్ష అభ్యర్థి వెనుకంజలో ఓటమి దిశగా ఉన్నారు. అందుకే లోక్ సభ ఎన్నికల ఫలితాలు రసవత్తరంగా మారాయి.. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి బొటాబొటి స్థానాలు సాధించే దిశగా మాత్రమే దూసుకెళుతోంది. ప్రారంభ ట్రెండ్స్ నాటి నుంచి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మ్యాజిక్ ఫిగర్ మార్క్ ను దాటగా.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా గట్టి పోటీనిస్తోంది.ఈ క్రమంలో జాతీయ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.. ఊహించని విధంగా అంచనాలను తారుమారు చేస్తూ.. కాంగ్రెస్ కూటమి కూడా ఎక్కువ సంఖ్యలో సీట్లలో ఆధిక్యంలో ఉండటంతో.. స్వతంత్ర అభ్యర్థులు.. పలు ప్రాంతీయ పార్టీలతో మాట్లాడుతున్నట్లు చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది.. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నితీష్ కుమార్, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ కింగ్ మేకర్లుగా మారుతారంటూ ఊహగానాలు వెలువడు తున్నాయి. జాతీయ మీడియా వర్గాలు కథనాలు వెలువరించాయి. 225 సీట్లకుపైగా ఇండియా కూటమి లీడ్ కొనసాగుతుండటంతో .. టీడీపీ, జేడీయూ, బీజేడీతో కాంగ్రెస్ చర్చలు జరుపుతుందంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నితీష్ కుమార్, చంద్రబాబుతో కాంగ్రెస్ చర్చించే అవకాశమందని విశ్వనీయవర్గాలు చర్చించినట్లు ఊహగానాలు వెలువడతుండటం చర్చనీయాంశంగా మారింది. 400 సీట్లకు పైనే అనే నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కేవలం బొటాబొటి మెజారిటీకే పరిమితమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అలా జరిగితే ఎన్డీఏ పక్షాలు మోడీ నాయకత్వాన్ని అంగీకరిస్తాయా అన్న చర్చకూడా మొదలయ్యింది. సార్వత్రిక ఎన్నికల వేళ అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీలు దేశవ్యాప్తంగా పలు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అయితే అవి ఏ మేర ఓటర్లను ప్రభావితం చేశాయనేది ఓట్ల లెక్కింపు వేళ సుస్పష్టమైంది. మొత్తంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్డీఎకు పూర్తి ఆధిక్యం వచ్చి...బిజెపికి సీట్లు తగ్గితే బిజెపిలో మోడీ నాయకత్వపై విశ్వాసం ఉంటుందా అన్నదే చర్చ. ఫలితాలు వెలువడితే తప్ప రాజకీయ చిత్రం స్పష్టం కాదు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి

మొదటిపేజీ తరువాయి..

24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

వారణాసిలో మోడీ ఘన విజయం

మొదటిపేజీ తరువాయి..

వెనకంజలో ఉండండ కాస్త టెన్షన్ పెట్టినా ఆ తరవాత లీడ్‌లోకి వచ్చారు. చివరకు మరోసారి వారణాసిని చేజిక్కించుకున్నారు. ఈ గెలుపుతో ఆయన హ్యాట్రిక్ కొట్టారు. 1991 నుంచి బీజేపీ వారణాసిలో 9 సార్లు విజయం సాధించింది.

మధ్యలో 2004లో కాంగ్రెస్ అభ్యర్థి ఖీఐ మిశ్రా విజయం సాధించారు. అప్పుడు మినహా ఎప్పుడూ వారణాసి బీజేపీకి కంచుకోటగా ఉంది. అజయ్ రాయ్ మూడుసార్లు వారణాసిలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నిజానికి మొదట అజయ్ రాయ్ 6,223 ఓట్లతో ముందంజలో ఉన్నారు. తరవాత మోదీ పుంజుకున్నారు. 5 లక్షల ఓట్ల మెజార్టీ రాగా అజయ్ రాయ్‌కి రాగా మోదీకి 6.12 లక్షల ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే...దేశవ్యాప్తంగా చూసుకుంటే మాత్రం బీజేపీ జోరు తగ్గింది. ఆశించిన స్థాయిలో ప్రభావం చూపించలేదు. 2014లో మోదీ వేవ్‌లో చాలా రాష్ట్రాలు క్లీన్‌స్వీప్ అయ్యాయి. కానీ ఈ సారి మహారాష్ట్ర, యూపీలో మాత్రం ఔఅం వెనకబడింది. ఇండీ కూటమి గట్టి ప్రభావాన్ని చూపించింది. 2014 నుంచి యూపీలో బీజేపీ బలం పెరుగుతూ వచ్చింది. కానీ ఇప్పుడు ఒక్కసారిగా వెనకబడిపోయింది. ఢిల్లీలో అధికారంలో ఉన్న 'ఆమ్ ఆద్మీ పార్టీ', ఉత్తరప్రదేశ్‌లో ఒకప్పుడు చక్రం తిప్పి, గత ఎన్నికల్లోనూ గట్టి ఉనికిని చాటుకున్న మాయావతి సారథ్యంలోని బీఎస్‌పికి 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చేదు అనుభవాన్ని మిగిల్చాయి.

2019 ఎన్నికల్లో ఒక్క పార్లమెంటు స్థానం కూడా గెలుచుకోని 'ఆమ్ ఆద్మీ పార్టీ' ఈసారి (2024) కూడా ఎన్నికల్లోనూ ఖాతా తెరవకుండానే చతికిలపడింది. బీజేపీ మరోసారి ఢిల్లీలోని 7 లోక్‌సభ నియోజకవర్గాల్లో విజయకేతనం ఎగురవేసింది. కొద్దిలో కొద్దిగా ఊరట అన్నట్టుగా 'ఆప్' పంజాబ్‌లో ఒక సీటు గెలుచుకుంది. ఉత్తరప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, దళిత

పవర్‌హౌస్‌గా పేరున్న మాయావతి పార్టీ బీఎస్‌పీ ఈసారి ఖాతా తెరవకుండానే చతికిలపడింది. బీఎస్‌పీ మొత్తం 80 సీట్లలో పోటీ చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోకపోవడం ఆ పార్టీని విస్తుపోయేలా చేసింది. 68 ఏళ్ల మాయావతి 1995, 1997, 2002, 2007లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఎంపీగా కూడా సేవలందించారు. ఉత్తరప్రదేశ్ అమేథీలో బీజేపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ గెలిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కిశోరీని అభినందించారు. ఆయన ప్రియాంకా గాంధీ ఎప్పుడో థీమా వ్యక్తం చేశానని ఎక్స్ లో తెలిపారు. శుభాకాంక్షలు కిశోరీ భయ్యా అని ట్విట్ చేశారు. ఆయన 1.8లక్షల ఓట్ల తేడాతో స్మృతి ఇరానీపై విజయం సాధించారు. ఈయన గెలుపుకోసం ప్రియాంక గాంధీ విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గతంలో కంటే తక్కువ సీట్లతో బీజేపీ సరిపెట్టుకుంది. దేశ రాజకీయాల్లో కీ రోల్ ప్లే చేసే ఉత్తరప్రదేశ్ లోక్ సభ స్థానాలు ఎక్కువ శాతం ఇండియా కూటమి గెలుచుకుంది.

మూడోసారి అధికారం కమలదళానిదే!

మొదటిపేజీ తరువాయి..

ఈ సారి ఎదురు గాలి వీస్తోంది. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాలు ఉండగా.. ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ లో 26 స్థానాల్లో ఎన్డీయే, 20 స్థానాల్లో ఇండియా కూటమి ఆధిక్యంలో ఉంది. వెస్ట్ బెంగాల్ లోనూ తృణమూల్ కాంగ్రెస్ హవా కనిపిస్తోంది.. గత ఎన్నికల్లో 22 స్థానాలు సాధించిన టీఎంసీ.. ఈ సారి కూడా 22 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. అయితే, 2019 ఎన్నికల్లో 18 స్థానాలు గెలిచిన బీజేపీ మాత్రం 12 స్థానాల్లోనే లీడింగ్ లో ఉంది.. మెజారిటీ స్థానాలు సాధించాల్సిన పెద్ద రాష్ట్రాల్లోనే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో.. భారీ మెజారిటీపై అంచనాలు పెట్టుకున్న ఎన్డీయే 3 వందల స్థానాల దగ్గరే ఆగి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.

కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు.

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు. యూ-టర్న్ రారాజు'గా పేరొందిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ-టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి.

రెండు చోట్లా రాహుల్ మార్క్

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. పైగా మోదీ మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలను జనం తిప్పికొడుతున్నారు. గత రెండు ఎన్నికలలో మోదీ గెలవడానికి కారణమైన సంక్షేమ పథకాల కన్నా ఎక్కువగా మోదీ ముస్లిం వ్యతిరేక వార్తలకే ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. అదే సమయంలో రాహుల్ గాంధీ మోదీకి తగిన కౌంటర్ ఇస్తూ తన ప్రసంగాలను కొనసాగించారు. అందుకే ముస్లిం ఓటర్ల మనసులు కూడా రాహుల్ గాంధీ గెలుచుకున్నారు. బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావించిన వారణాసి నియోజకవర్గంలో స్వయంగా ప్రధానే కొన్ని రౌండ్లలో వెనకబడటం చూస్తుంటే స్పష్టంగా ఇండియా కూటమి ప్రభావం కనిపిస్తోంది. వయనాడ్, రాయ్ బరేలీలో 50 వేలనుంచి లక్ష మెజారిటీతో రాహుల్ గాంధీ గెలుపొందే అవకాశాలు ఈ ఎన్నికలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలి, రెండో విడత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఆశించిన మేర సీట్లు రావని తేలి పోయింది. ఇక దక్షిణాదిన సత్తా చాటాలని ప్రయత్నం చేస్తోంది. ఈ తరుణంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో రాహుల్ చేపట్టిన యాత్రకు ఊహించని రీతిలో ఆదరణ అన్ని వర్గాల నుంచి లభించింది. రాహుల్ గాంధీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతో బీజేపీ ఆందోళనకు గురవుతోంది. యూట్యూబ్ లో వీక్షకుల పరంగా చూస్తే రికార్డు బద్దలు కొట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి 40 శాతం వీక్షించగా , యూపీ కాంగ్రెస్ కు సంబంధించి 14 శాతం, ఆప్ ను 13 శాతం, రాహుల్ గాంధీని 11 శాతంగా ఉంటే మోదీని కేవలం 9 శాతం మాత్రమే వీక్షించడం విశేషం. ఈ సారి జరిగిన ఎన్నికలలో రాహుల్ ఎంతో హుందాగా ప్రసంగించిన తీరు, జోడో యాత్రతో పెరిగిన ఆత్మవిశ్వాసం వెరసి రాబోయే కాలంలో కాబోయే ప్రధాని రాహుల్ అనడంలో ఎలాంటి సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా కాంగ్రెస్ కూటమి అంచనాలను తలకిందులు చేస్తున్నది. ఎగ్జిట్ పోల్స్.. ఎగ్జాక్ట్ పోల్స్ కాదని తేల్చి చెబుతున్నది.తాము ఎగ్జిట్ పోల్స్ నమ్మబోమని, తమ పీపుల్స్ పోల్ ప్రకారం 295o సీట్లు ఇండియా కూటమి గెలుస్తున్నట్టు తెలిపింది. కానీ, ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఇందుకు భిన్నంగా.. ఎన్డీయే కూటమే భారీ మెజార్టీతో

కేంద్రంలో అధికారాన్ని చేపడుతుందని ఊదరగొట్టింది. 400 సీట్లు కాకున్నా.. అందుకు దరిదాపుల్లో ఎన్డీయే కూటమి సీట్లు సాధిస్తుందని నమ్మబలికింది. కానీ, ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ కూటమి నిజంగానే వారు చెప్పినట్టు అంచనాలను తలకిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నది. ఇప్పటి వరకు ఎన్డీయే కూటమి 296 స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇండియా కూటమి 226 సీట్లల్లో లీడ్‌లో ఉన్నది. ముందుగా ఊహించినట్టు బీజేపీ ఉత్తరాదిన వెనుకబడింది. యూపీ(80 సీట్లల్లో 43 స్థానాల్లో కూటమి ముందంజ)లో కాంగ్రెస్ కూటమి అనూహ్యంగా పుంజుకోవడంతో బీజేపీ ఖంగుతిన్నది. దక్షిణాదిలో తమిళనాడు(బీజేపీ కూటమి ఒక్క సీటులోనూ లీడ్‌లో లేదు), కేరళ(20 సీట్లల్లో బీజేపీ రెండు సీట్లల్లో మాత్రమే లీడ్‌లో)ల్లో ఇండియా కూటమికి తిరుగే లేకుండా ఫలితాలు కనిపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్(42 సీట్లల్లో 10 స్థానాల్లో టీఎంసీ 31, కాంగ్రెస్ 1 సీట్లలో లీడ్‌లో ఉన్నది), మహారాష్ట్ర(48 స్థానాల్లో 30కిపైగా సీట్లల్లో కాంగ్రెస్ కూటమి ముందంజ)ల్లో కూటమికి మంచి ఫలితాలు వస్తున్నట్టు తెలుస్తున్నది. ఏపీలో మాత్రం కూటమి బీజేపీకి ఎక్కువ కలిసివచ్చేలా ఉన్నది. ఇక ఎప్పటిలాగే మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, రాజస్తాన్ వంటి హిందీ బెల్ట్ రాష్ట్రాల్లో బీజేపీ పట్టు నిలుపుకున్నట్టు ఫలితాల సరళి వెల్లడిస్తున్నది. కాగా, హర్యానాలో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య టఫ్ ఫైట్ ఉన్నది. ఢిల్లీలో మాత్రం ఆప్ పట్టు నిలుపుకోకపోవడంతో బీజేపీ 5 సీట్లల్లో లీడ్‌లో ఉన్నది. ఛత్తీస్‌గడ్(11 సీట్లల్లో 10 సీట్లు), ఒడిశా(21 సీట్లల్లో 18 సీట్లు), జార□ండ్ (14 సీట్లల్లో 9 సీట్లు), హిమాచల్ ప్రదేశ్(4 సీట్లకుగాను 4 సీట్లు)లో బీజేపీ ఎక్కువ సీట్లల్లో ముందంజలో ఉన్నది. బిహార్‌లో ఎన్డీయే కూటమిలోని జేడీయూ మెజార్టీ స్థానాల్లో లీడ్‌లో ఉన్నది.కానీ, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినట్టుగా ఎన్డీయే కూటమి గెలుపు నల్లేరు మీద నడకలా లేదు. కాంగ్రెస్ కూటమి టఫ్ ఫైట్ ఇస్తున్నది. ఆ కూటమి చెబుతున్నట్టుగా 295o సీట్లు గెలుచుకున్నా.. ఆశ్చర్యపోయే పరిస్థితులు లేవు. దీంతో మూడో సారి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొలువుదీరుతుందా? లేక మార్పు ఖాయం కానుందా? అనేది ఉత్కంఠగా మారింది.

నీట్ యూజీ

తుది ఆన్సర్ 'కీ' విడుదల

మొదటిపేజీ తరువాయి..

వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫైనల్ ఆన్సర్ కీ మంగళవారం విడుదలైంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు నీట్ యూజీ తుది ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 14న నీట్ యూజీ ఫలితాలు విడుదలకానున్నాయి. కాగా ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరందరికీ మే 5న దేశవ్యాప్తంగా 571 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగింది. నీట్ యూజీలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ బీడీఎస్, బీఎస్‌ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్‌ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

భారతీయ రైల్వేలు
రైల్వే ఎలక్ట్రిఫికేషన్
www.ireps.gov.in

టెండర్ ప్రకటన సం. : RESC/EL/TN/24-25/04, తేదీ : 04-06-2024

PUB/0528

భారత రాష్ట్రపతి తరపున, చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, సికింద్రాబాద్ వారు కింది పనుల కోసం (ఆన్‌లైన్) ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం. : 1. టెండర్ సంఖ్య: RESC-EL-SQ-Gr207-24-25-RT-08. పని వివరణ: దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లో రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్ట్/సికింద్రాబాద్‌లోని బెరంగాబాద్, పర్భాని & ADEE/TRD కార్యాలయాలు నాందేడ్; బెరంగాబాద్ & నాందేడ్ వద్ద ADSTE కార్యాలయాలు; జల్నా & నాందేడ్ వద్ద SSE (టెలి) కార్యాలయాలు; రైల్వే విద్యుదీకరణలోని మన్మాడ్ - ముద్ఖేడ్ సెక్షన్ (గ్రూప్ - 207)లోని వివిధ స్టేషన్లలో పర్భాని & సెలులో SSE (సిగ్నల్) కార్యాలయాలు మరియు 27 యూనిట్లు టైప్ - II, 14 యూనిట్లు టైప్ - III మరియు 8 యూనిట్ల టైప్ - IV స్టాఫ్ క్వార్టర్స్ విద్యుద్దీకరణ. సుమారు విలువ : రూ.54,67,786/-. బయానా ఆన్‌లైన్ ద్వారా : రూ.1,09,400/-. చెల్లించాలి టెండర్ ఫారమ్ ధర రూ. : నిల్ పూర్తిచేయుకాలం : 4 నెలలు (నాలుగు నెలలు). టెండర్ తెరుచు స్థలం: సికింద్రాబాద్.

క్ర.సం. 1. వివరణ : ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్‌ను ముగింపు సమయం : 15:00 గంటలు. తేదీ : 19-06-2024.

క్ర.సం. 2. వివరణ : ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా ట

బిజెపి కార్యకర్తల సంబరాలు

నేరడిగొండ జూన్ 4 (ప్రజా జ్యోతి): అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికలో బిజెపి అభ్యర్థి గెడం నగేష్ గెలుపుతో మంగళవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి,

సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో బిజెపి మండల కన్వీనర్ సాబ్లె సంతోష్ సింగ్, లింగంపల్లి సురేష్, ప్రవీణ్ కుమార్, బిజెపి పార్టీ అనుబంధ మండల శాఖల నాయకులు, బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

నేరడిగొండ జూన్ 4(ప్రజా జ్యోతి): అక్రమంగా ఆటో లో తరలిస్తున్న

కలపను ముందస్తు సమాచారం మేరకు మంగళవారం ఉదయం పట్టుకున్నట్లు ఎఫ్ ఆర్ ఓ, బి గణేష్, తెలిపారు. ఎఫ్ ఆర్ వో తెలిపిన వివరాల ప్రకారం తర్నం నుండి కుమారి గ్రామానికి అక్రమంగా ఆటోలో 13 టేకు దుంగలను సుమారు విలువ 60000 కలపను నలుగురు వ్యక్తులు తరలిస్తుండగా సిబ్బంది ఆధ్వర్యంలో మాటు వేసి పట్టుకోవడం జరిగిందని, పట్టుకున్న ఆటో ను సీజ్ చేసి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ప్రజా పాదయాత్ర ఫలితమే అధిక మెజారిటి

నేరడిగొండ జూన్ 4 (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు ధ్యేయంగా బోథ్ నియోజకవర్గం లో చేపట్టిన ప్రజా పాదయాత్ర ఫలితమే ఈనాటి మెజారిటీ ఫలితం అని మంగళవారం విలేకరులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతీ కార్యకర్త ను నాయకులను కలుపుకొని ఎండలను సైతం

లెక్కచేయకుండా నియోజకవర్గం మొత్తం ప్రజా పాదయాత్ర చేపట్టి ప్రతీ తండాకు, గుడేలకు, ప్రతి గుండెకు, కాంగ్రెస్ పార్టీ ని చేతి గుర్తును తీసుకు వెళ్లడం ప్రజల మదిలో ఉండడం వలన బోథ్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి 70 వేల ఓట్లే నిదర్శనం కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ అని అన్నారు. గత అసెంబ్లీ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ కి 32 వేలు ఓట్లు రాగా ఇప్పుడు 38 వేల ఓట్లు అధికంగా రావడం ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పెరుగుతున్న ఆదరణ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.బోథ్ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన పాదయాత్ర మేధావి రాజకీయ వర్గాలలో చర్చ జరగడం గమనార్హం, తనతోపాటు ప్రజా యాత్ర లో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు అభిమానులకు అశ్విన్ రెడ్డి, ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో పార్టీ కోసం పనిచేయాలని ప్రతి ఒక్క కార్యకర్తకు పిలుపునిచ్చారు.

బజార్హత్నూర్ లో బిజెపి పార్టీ ఘన విజయ సంబరాలు

అదిలాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోడం నగేష్ కాంగ్రెస్ అభ్యర్థి పై 90 వేల 932 ఓట్ల మెజారిటీతో ఘన విజయం

బజార్హత్నూర్, (ప్రజా జ్యోతి)

జూన్ 4/2024, ఆదిలాబాద్ జిల్లా, బజార్హత్నూర్ మండల కేంద్రంలో, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ప్రధాన నరేంద్ర మోడీ బలపరచారని బిజెపి ఎంపీ అభ్యర్థి, గోడం నగేష్ అన్నారు, బిజెపికి ఓ టు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో తన కోసం శ్రమించిన కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు,తన విజయానికి బజార్హత్నూర్ మండల కేంద్రంలోని కార్యకర్తలు, నాయకులు, టపాకాయలు పేలుస్తూ సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో,తడక శ్రీనివాస్, గంట రవి,జామ్ సింగ్,శేఖర్,యోగేష్, బంజా విజయ్, ధను,తదితరులు పాల్గొన్నారు

అంతుచిక్కని ఓటరు నాడి

బోథ్ జూన్.4. (ప్రజా జ్యోతి)

అంతు చిక్కని ఓటరు నాడి రాజకీయ వ్యూహకర్తలకు కూడా ఊహించని రీతిలో తీర్పునిచ్చిన నా దేశ రాష్ట్ర ప్రజలు ఓడలు బండ్లు బండ్లు ఓడలు ఐతన్న సామెత నిజం చేస్తూ ఎగ్జిట్ పోల్ సర్వేలు వీటన్నింటికి అందనంత దూరంలో నా ప్రజలు విచక్షణతో వివేకంతో తీర్పుని ఇవ్వడం జరిగింది. ప్రజలు ఎటువైపు ప్రజల నాడిని తెలుసుకోవడం ఈ సర్వేల తరం అవుతుందా భవిష్యత్తును ఊహించి చెప్పడం వీరి తరమా విరేమైనా కాలజ్ఞానుల లేక దైవాంశ సంభూతుల ఒక్కటి మాత్రం నిజం. నా దేశ ఓటరు గొప్ప విజ్ఞానవంతుడు తన విచక్షణతో వివేకంతో ముందుకు సాగుతున్న ఒక చైతన్యవంతమైన ఓటర్ ప్రభుత్వాలతమ ఊహకుకూడా అందని తీర్పు ఇస్తున్న నేటి ఓటరు ఈ ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛను హరించే హక్కు నియంతృత్వానికి దొరల పాలనకు అభివృద్ధికి పట్టం కట్టని ప్రభుత్వాలకు ప్రజలు నేడు ఓటు అనే ఆయుధంతో తిరుగు లేని సమాధాన్ని ఇస్తున్న రోజులు నేటివి మీ ప్రభుత్వాల ఊహ ఎంతో గొప్పగా ఉండవచ్చు మా వైపు అనుకున్న ప్రజలు రేపటి రోజు నీదని ఎలా నిర్ణయించుకుంటావు మీ ప్రభుత్వాలకు ఇప్పటికైనా కనువిప్పు కలగవలసిన అవసరం ఉన్నది నేడు నా ఓటరు చైతన్యవంతుడు ఆ ఓటరుని నువ్వు ఎన్నటికీ మభ్య పెట్టలేవు మీ సర్వేలన్నీ బూడిదలో పోసిన పన్నీరే ఎవరి ఊహకు ఎవరి అంచనాలకు అందనీ నా ఓటరు చైతన్యం ఈ దేశ

చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు నా దేశ ఓటరు ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించుకోవడంలో ముందంజకు సాగుతున్న క్రమం ఇప్పుడిప్పుడే చైతన్యవంతమవుతున్న పరిణామం ఈ ప్రజాస్వామ్య దేశంలో ఒంటెద్దు పోకడలకు అహంకారానికి మీ త్రిశంకు స్వర్గ మాటలకు ఎన్నడు ఇనని ఓటర్ అన్న. దేశ చరిత్రలో అనేక రాజులు మహారాజులు కాలగర్భంలో కలిసిన సందర్భం చూస్తున్నం ప్రజలను కాదని ఏ ప్రభుత్వాలు కూడా తన మనగడను సాగించని చరిత్రను చూసినం ఓ ప్రభుత్వాలరా ఇకనైనా మేలుకోండి. మీ విభజించు పాలించు మీ ఒంటెద్దు పోకడలు మీ అనాలోచిత నిర్ణయాలకు అడుగులకు మడుగులు ఒత్తేకాలానికి చెల్లుబాటు ఏనాడు చెల్లదు అంటున్న నా ఓటరు అన్న ఓ ప్రభుత్వాలారా ఇకనైనా మేల్కొనండి అభివృద్ధికి బాటలు వేయండి మీ కళ్లి బొల్లి కబుర్లు లను వినడానికి నా దేశ ప్రజలు ఎప్పటికీ సిద్ధంగా లేరని తెలుసుకోండి లేకుంటే మీ అధికారానికి ఎప్పటికీ అద:పాతాలమే. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనే యుద్ధంలో ఎప్పటికీ విజయం నా ప్రజలదే ఈ దేశ ప్రజలు చైతన్యవంతులైన నాడు మీ ప్రభుత్వాల పునాదులు కూకటి వేళ్ళతో ఎప్పటికీ కదిలించడానికి నా దేశ ప్రజలు ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉన్నారనడానికి నేడు చెప్పుతున్న ఫలితాలు నా ఓటరు నాడిని పసిగట్టడం ఈ దేశ ప్రభుత్వాల తరం కాదు కదా ఏ రాజకీయ వ్యూహకర్తలకు మీ ఇంటలిజెన్స్ సర్వేలకు ఎగ్జిట్ పోల్స్ అని గొప్పగా చెప్పుకుంటున్న మీ ఫలితాలకు ఎన్నటికీ మీ ఊహలకు అందనంత దూరంలో ఉన్న నా దేశ చైతన్యమైన ఓటరు.

ఆదిలాబాద్
షేక్ అలీ, రాజకీయ విశ్లేషకుడు

ఆదిలాబాద్ షా గోడం నగేష్

అదిలాబాదులో బిజెపి అభ్యర్థి ఘన విజయం

అడ్రస్ లేకుండా పోయిన బి ఆర్ఎస్

నలుగురు ఎమ్మెల్యే ల కష్టానికి ఫలితం

కమలం వైపే మొగ్గు చూపిన అ ది లాబాద్ ఓటర్లు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 4, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ ప్రజలు కమలం వై పే మొగ్గుచూపారు. ఆదిలాబా ద్ లో బిజెపి ఘన విజయం సా ధించింది. ఆదిలాబాద్ ను మ రోసారి తన ఖాతాలో వేసుకుం ది. ఆదిలాబాద్ గడ్డపై మరోసా రి బిజెపి జెండా ఎగుర వేసింది. ఇక అదిలాబాద్ షా గోడం నగే ష్ అయ్యారు. కాంగ్రెస్, బిజెపి మధ్య హెూరాహెూరీగా పోరు జరి గింది. బిజెపి ఆధీనంలో ఉన్న ఆదిలాబాద్ ను ఎట్టి పరిస్థితు ల్లో వదులుకోబోమని బిజెపి నేతలు నలుగురు ఎమ్మెల్యేలు పట్టుబట్టి నడుంబిగించి తమ దైన రీతిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వారి వారి ని యోజకవర్గాల్లో భారీ మెజార్టీని సాదించిపెట్టారు. ఈసారి బిజె పి కోటను బద్దలు కొడతామని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మూడుసార్లు, ఏ ఐసీసీ నాయకుడు, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రా హుల్ గాంధీని ఎన్నికల ప్రచా రంలోకి దింపింది. అంతేకాదు అనేక మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుల ను, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని వారి చేత విస్తృ తం గా ప్రచారం నిర్వహించింది. యోదాని యోధులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం వల్ల ఇక గెలు పు సునాయాసంగా కాంగ్రెస్ పా ర్టీ భావించింది. అయినప్పటికీ బిజెపి కోటను బద్దలు కొట్ట లేక పోయారు. గతంలో సిట్టింగ్ ఎం పీగా ఉన్న సోయం బాపురావు ను కాదని బిజెపి అధిష్ఠానం ఈ సారి బిఆర్ఎస్ పార్టీ నుంచి బి జెపిలో చేరిన గోడం నగేష్ కు టికెట్ ను కట్టబెట్టి రంగంలోకి దింపింది. మరోసారి ఆది లాబా ద్ పార్లమెంటు స్థానం ను నరేం ద్ర మోడీకి బహుమానంగా ఇ స్తామని ప్రథిన భూని ఎన్నికల ప్రచారం లో దిగారు. సిట్టింగ్ స్థా నంను ఎట్టి పరిస్థితుల్లో కూడా వదులుకోకుండా పకడ్బందీ వ్యూహంతో ప్రచారం నిర్వహిం చారు. చివరికి నగేష్ ను గట్టు ఎక్కించారు. మరోసారి ఆదిలా బాద్ ను తమ ఖాతాలో వేసు కున్నారు. బిజెపి అభ్యర్థి గోడం నగేష్ అఖండ విజయం సాధిం చారు. బిజెపి అభ్యర్థి దాదాపు 90 వేల పై చీలుకు మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై విజ యం సాధించారు. మొత్తం 23 రౌండ్ల లోను చివరికి పోస్టల్ బ్యాలెట్ లోను బిజెపి అభ్యర్థి ఆధిక్యం సాధిస్తూ వచ్చారు. గో డం నగేష్ కు మొత్తం 5, 71, 9 84 ఓట్లు పోల్ కాగా, సమీప

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సు గుణకు 4,79,084 ఓట్లు లభిం చాయి. బీజేపీ అభ్యర్థి గోడం న గేష్ సమీప కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థి ఆత్రం సుగుణ పై 90,932 ఓ ట్ల ఆదిక్యంతో అఖండవిజయం సాధించారు. ఇక బిఆర్ఎస్ పా ర్టీ అభ్యర్థి ఆత్రం సక్కు అడ్రస్ లేకుండా పోయారు. మొదటి రౌండు నుంచి కూడా ఆయన చివరి వరుస లోనే నిలుస్తూ వ చ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్య ర్థి ఆత్రం సక్కు 1, 37, 592 ఓ ట్ల తో సర్ది పెట్టుకోవాల్సి వ చ్చింది.

ఇది ప్రజల గెలుపు గోడం నగేష్

అదిలాబాద్ పార్లమెంట్ స్థా నంలో అఖండ విజయం సా ధించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇ ది ఆదిలాబాద్ ప్రజల విజయ మని అభివర్ణించారు. ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై ఉన్న నమ్మకం, విశ్వాసంతో త నకు ఓటు వేసి గెలిపించారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో గెలిపించి నందుకు కృతజ్ఞతలు తెలిపా రు. ప్రజల నమ్మకాన్ని,విశ్వాసా న్ని ఏమాత్రం విస్మరించకుండా, వమ్ము చేయకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలను నిస్వార్థం గా పేద ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖా ల్లో పాలు పంచు కుంటానని అ న్నారు. అదిలాబాద్ జిల్లాలో బిజెపి ప్రతి గ్రామంలోకి వెళ్లిం దని మరింత పటిష్టంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని, వ చ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూ జిల్లాలో అన్ని స్థానాలు బి జెపి కైవసం చేసుకునే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు. సి ట్టింగ్ ఎంపీ ఉన్నప్పటికీ తనపై ఉన్న నమ్మకంతో, విశ్వాసంతో పార్టీ అధిష్ఠానం టికెట్టు ఇచ్చిం దని అదే విశ్వాసం తోనే పార్టీ పటిష్టతకు పార్లమెంటు పరిధి లోని గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొ న్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప ని చేస్తానన్నారు. అహర్నిశలు కష్టపడి, శ్రమించి తనను గెలి పించిన కార్యకర్తలకు నాయకు లకు ఆయన ధన్యవాదాలు తె లిపారు. ప్రతి గ్రామంలో పర్య టించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అది లాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న నలుగురు ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, పా యల శంకర్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ తన గెలుపుకు విశేషంగా కృషి చేశా రని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సిర్పూర్ టి, నిర్మల్, ముధోల్, అదిలాబాద్, ఎమ్మెల్యేలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉ న్నప్పటికీ తనను ఆదరించినందుకు ఆయన ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు. త న గెలుపును వారి భుజస్కం దా లపై వేసుకొని కష్టపడి పని చేసి విజయం సాధించి పెట్టా ర ని, ఆదిలాబాద్ స్థానమును ఎ ట్టి పరిస్థితుల్లో వదులు కోభో మన్న పట్టుదలతో అహర్నిశ లు శ్రమ పడ్డారని ఆయన పే ర్కొన్నారు. వారిశ్రమ ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటమికి ఎ న్ని కుట్రలు పన్నిన ప్పటికీ, ప్ర జలు విశ్వాసంతో తనను గెలి పించారని అన్నారు. ప్రజల ఆశ యాలకు అనుకూలంగా పని చే స్తానని అన్నారు. రానున్న కా లంలో తెలంగాణ రాష్ట్రం లో నూ అధికారం చేపట్టే దిశగా బి జెపి గెలుపుకు ప్రయత్నిస్తానని అన్నారు. రాబోయే కాలంలో తె లంగాణలో కూడా బిజెపి అధి కారం లోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

తాను అదిలాబాద్ ఎంపీ స్థానం నుంచి గెలిచిన వెంటనే తన వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు చేస్తానని మొక్కుకున్న గోడం నగేష్ ఫలితాలు వెలువడిన వెంటనే ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని శాంతి నగర్ లో ఉన్న కన్యకా పరమేశ్వరి మందిరంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి ముక్కులు చెల్లించుకున్నా రు. ఈయన వెంట అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ము ధోల్ ఎమ్మెల్యే రామారావు పటే ల్, సిరిపూర్ ఎమ్మెల్యే పాల్వా యి హరీష్ బాబు, నాయకులు ముస్తాపూరె అశోక్ తదితరులు ఉన్నారు.

బిజెపి విజయోత్సవ ర్యాలీ

అదిలాబాద్ పార్లమెంట్ స్థానం ను అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకున్న అనంతరం ఆదిలా బాద్ లో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరు పుకున్నారు. టపాసులు పేల్చు తూ, మిఠాయిలు తినిపిస్తూ, ఆనందోత్సాహాలు జరుపు కు న్నారు. నృత్యాలు చేస్తూ

ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం నుం చి కలెక్టర్ చౌక్ వరకు నృత్యా లు చేస్తూ, పాటలు పాడుతూ, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. టపాసు లు పేల్చుతూ అంగరంగ వైభ వంగా ఆనందోత్సవాలు జరు పుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చౌక్ లో ప్రజలను ఉద్దే శించి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ గోడం నగేష్ లు ప్రసంగించారు. బిజెపి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒ క్కరికి ఈ సందర్భంగా ధన్యవా దాలు తెలిపారు. ఈ ర్యాలీకి అదిలాబాద్ పార్ల మెంటు పరి ధిలోని ఆదిలాబాద్, బోథ్, నిర్మ ల్, ముధోల్, సిర్పూర్, ఖానా పూర్, ఆసిఫాబాద్ తదితర ఏ డు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి కార్యకర్తలు, నాయకు లు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

విద్యార్థులు సహజమైన ఆహారాన్ని తీసుకోవాలి

జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి రవిందర్

వికాసం ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు అవగాహన

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 4, (ప్రజా జ్యోతి)

విద్యార్థులు సహజమైన ఆహారాన్ని తీసుకోవాలని జనవిజ్ఞాన

వేదిక ప్రధాన కార్యదర్శి నూతల రవిందర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు లోనీ కెబి కాంప్లెక్స్ లో గల" వికాసం ప్రత్యేక పాఠ శాల"– లో సమ్మర్ క్యాంప్ నిర్వ హిస్తున్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఫ్రమలు, వాస్తవా లు, పేపర్ క్యాప్స్, మంటలు మింగడం ఎలా,కూల్ డ్రింక్స్ తయారి, నష్టాల గురించి అవ గాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ప్రధాన కార్యదర్శి నూతుల రవీందర్ మాట్లాడు తూ – "విద్యార్థులు జంక్ ఫుడ్స్ మానీ, సహజ ఆహార పదార్థలై న ఇంట్లో వండిన వేడి ఆహారం భుజించడం, పాలు, గుడ్లు మాంసం, పండ్లు తినడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటూ చక్కటి విద్యను కొనసాగించ డానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జెవివి సైన్స్ మెగ్నీషియన్ మె స్రం రాజు,

మ్యాజిక్ చేసి చూ పించారు. ఈ కార్యక్రమం లో ఉట్నూర్ మండల ప్రధాన కా ర్యదర్శి ఆత్రం బాదు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జాదవ్ వికాస్, బలరాం, సరళ, సంధ్య, శ్వేత, పవిత్ర విద్యార్థులు పాల్గొ న్నారు.

కాంగ్రెస్ ఓటింగ్‌శాతం పెరగడం హర్షణీయం

ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి

కాంగ్రెస్ కు ఓటేసిన ప్రతిఒక్కరి కీ ధన్యవాదాలు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 4, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గంలో గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగనిరీతిలో ఓటింగ్ శా తం పెరగడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెం బ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రజాసే వా భవన్‌లో ఆయన మీడియా తో మాట్లాడుతూ రెండు లక్షల 50 వేలు మైనస్‌గా ఉన్న ఓట్ల ను 78 వేలకుపైగా సాధించేందు కు శ్రమించిన నాయకులు, కా ర్యకర్తల కృషిని ఆయన కొని యాడారు. ఎన్నికల్లో గెలుపోట ములు సహజమని, పెరిగిన ఓటింగ్ శాతం రానున్న ఎన్నిక లకు దోహద పడుతుందని ఆ శాభావం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వం చన లేకుండా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చా రు. తమ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటు వేసిన ప్రతీ ఒ క్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కార్య కర్తలకు అన్నివేళలా తాను అం డగా ఉంటానని, ఓటమికి ఎవ రూ నైరాశ్యం చెందవద్దని ఆయ న భరోసా ఇచ్చారు. ఆదిలాబా ద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు ఇలాగే ఉండాల ని ఆకాంక్షించారు. అటు దేశం లోనూ మోదీ మానియాకు ధీ టుగా ఇండియా కూటమి దూ సుకెళ్లిందన్నారు. ఓటర్లు విభి న్నమైన తీర్పునిచ్చి ఇండియా కూటమికి రెండు వందలపైగా సీట్లను కట్టబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కౌన్సి లర్ కలాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ రా వు, లోక ప్రవీణ్‌రెడ్డి, ఇతర నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాం

- లోకల్ బాడీలో సైతం కాంగ్రెస్ పార్టీ హవానే కొనసాగుతోంది
- ఎంపీ మల్లు రవి విజయోత్సవ ర్యాలీలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 04(ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మట్టి కొట్టుకుపోయిందని, బిఆర్ఎస్ పార్టీని 100 అడుగుల లోతూలో బొంద పెట్టామని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అఖండ విజయాన్ని సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డిని రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.తన విజయం కోసం అహర్నిశలు కష్టపడిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి నాగర్ కర్నూల్ ఎంపీ.మల్లు రవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

'ఈటల రాజేందర్ ' గెలుపు తో మల్కాజిగిరి లో...బిజెపి నాయకుల సంబరాలు

మల్కాజిగిరి, జూన్ 4, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీ తో ఘన విజయం సాధిం చడంతో

మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలో బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నా రు. అనంతరం మల్కాజిగిరి నుంచి తరలి వెళ్ళి 'ఈటల' ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడు తూ...మల్కాజిగిరి ఎంపీ గా ఈటల రాజేందర్ ను 3,91,655 ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, కార్పొరేటర్లు శ్రవణ్ , క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత యాదవ్, సీనియర్ నాయకులు జీడీ బాలచందర్ గౌడ్, ధనుంజయ , మడిపడిగ జగధీష్ గౌడ్,వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం

నందిగామ, జూన్ 04(ప్రజాజ్యోతి): మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి నందిగామ

మండల పరిధిలోని మొదలగుడ గ్రామంలో తన నివాసంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా మండలంలోని నరసప్పగూడ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు శాలువా పూలమాలవులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్ జంగిల్ కుమార్ కృష్ణయ్య సిద్దు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో టీడీపీ శ్రేణుల సంబరాలు

యాచారం, జూన్ 04 (ప్రజాజ్యోతి):

ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంతో మండల టిడిపి శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల పరిధిలోని నందివనపర్తిలో టీడీపీ నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం రావడం ఖాయం అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొంగళ్ళ మల్లారెడ్డి, నక్క మహేందర్, కొండాపురం యాదయ్య, నక్క వెంకటేష్ గుండేమోని యాదయ్యతోపాటు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ దే విజయం

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి విజయ డంకా మోగించారు

ఓటర్ మహాశయులకు ఒక పూజారిగా సేవలందిస్తా

ప్రెస్ మీట్ లో నాగర్ కర్నూలు జిల్లా ఎంపీ మల్లు రవి

నాగర్ కర్నూల్ జిల్లా(ప్రజా జ్యోతి ప్రతినిధి)జూన్ 4: నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి, బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ,బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కుమార్ మధ్యలో పార్లమెంట్ ఎన్నికల ఉత్కంఠ పోరులో నువ్వా.. నేనా గెలుపు మాదంటే మాదే అన్న చందస్తంగా నెలకొంది. ఈ ఉత్కంఠ పోరు లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవి విజయం సాధించారు. ఇది లా ఉండగా గతంలో కంటే ఈసారి 2024 ఎన్నికల్లో అభ్యర్థులతో పాటు నాయకుల్లో హై టెన్షన్ మొదలైంది ఈ నేపథ్యంలో మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఉదయం నుండి అభ్యర్థుల టెన్షన్ కాగా మొదటి రౌండ్ నుంచి, చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి 73 వేల 524 ఓట్లతో ప్రత్యార్థులపై మెజార్టీ సాధించి విజయ డంకా మోగించారు. బిజెపి పార్టీ అభ్యర్థి భారత్ ప్రసాద్ ఎవరు ఊహించని రీతిలో, భరత్ ప్రసాద్ కుమార్ 3 లక్షల 29 వేల 524 ఓట్ల మెజార్టీ సాధించారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్

ప్రవీణ్ కుమార్ రెండు లక్షల 78 వేల 876 ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితం అవడం జరిగింది. ఏడు నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల వివరాలు నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ పరిధిలో మొత్తం ఓటర్లు 17 లక్షల 38వేల 264 మంది ఓటర్ మహాశయులు ఉండగా.. పోలైన ఓట్లు 12 లక్షల 7471 ఓట్లు పోలయ్యాయి. కాగా

ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి లక్ష 82 వేల 550- గద్వాల లక్ష 92 వేల 300- అలంపూర్ 1,77 వేల 780- నాగర్ కర్నూల్ 1, 60 వేల 394- అచ్చంపేట లక్ష 61 వేల 301- కల్వకుర్తి లక్ష 77 వేల 226- కొల్లాపూర్ లక్ష 55 వేల 917 కాగా థర్డ్ జెండర్ గా 39 అలాగే పోస్టల్ బ్యాలెట్ 14,491 ఓట్లు ఉన్నాయి

నాగర్ కర్నూల్ ప్రజలకు పూజారి నవ్వుతా

నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు పూజారినై, గ్రామీణ ప్రాంతాల్లో అర్థం నన్ను అక్కున చేర్చుకొని గెలిపించిన ప్రజలకు, నేను గ్రామ సేవకుడిగా నిస్వార్థంగా ప్రజల పక్షాన సేవకుడిగా పని చేస్తానని మీడియా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా విజయ డంకా మోగించిన డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన సోనీ అమ్మకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నానని ఎంపీ అభ్యర్థి పేర్కొన్నారు. ఈ విజయానికి సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు, అందరూ కలిసికట్టుగా పనిచేసిన సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు అదేవిధంగా సహకరించిన ఎమ్మెల్యేలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో అభివృద్ధి పరిచే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని మల్లు రవి వివరించారు.

నాగర్ కర్నూల్ ఎంపీ గా గెలిచిన డాక్టర్ మల్లు రవికి జిల్లా నాయకులతో పాటు ఎమ్మెల్యేలు శు భాకాంక్షలు తెలిపారు.

దేశంలో మళ్ళీ నరేంద్ర మోడీ ప్రధాని గా ఆశీర్వదించారు..

బిజెపి పరిపాలన వల్ల దేశం సురక్ష

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్...

వనపర్తి జిల్లా ప్రతినిధి,జూన్ 4(ప్రజా జ్యోతి): దేశంలో మళ్లీ నరేంద్ర మోడీని ప్రధానిగా ఆశీర్వదించడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు. సీనియర్ అడ్వకేట్ మున్నూరు రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడడం దేశ ప్రజలందరూ మళ్ళీ నరేంద్ర మోడీ వైపు మొగ్గు చూపడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. దేశ భద్రత నరేంద్ర మోడీ ప్రతిష్టంగా అమలు చేసినందుకు దేశ ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఆమోగయోగంగా ఉన్నాయని అందుకే ప్రజలు మళ్ళీ బిజెపి ప్రభుత్వం గెలిపించాలరని ఆయన అన్నారు. దేశ ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నాగర్ కర్నూల్ పార్లమెంటు లో నైతిక విజయం బిజెపిదే..

నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి రెండో స్థానానికి చేరుకుందని నైతిక విజయం బిజెపి పార్టీదాని ఆయన అన్నారు. ఏడు నియోజకవర్గంలో గతంలో పోల్చుకుంటే ఈసారి బిజెపికి ప్రజల ఆదరణ పెరిగిందని ముఖ్యంగా నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని తపనతో ప్రజలు ఉత్సవం తో ఉన్నారని కానీ నాగర్ కర్నూల్ పార్లమెంటులో త్రుటిలో విజయం తప్పిపోయిందని ఆయన అన్నారు. అధికారంలో కాంగ్రెస్ ఉంది కాబట్టే అతి తక్కువ ఓట్లతో బిజెపి అభ్యర్థి ఓడిపోయిందాని కానీ నైతిక విజయం మాత్రం బిజెపి అని ఆయన అన్నారు..

అడ్డాకులలో బిజెపి సంబరాలు

దేవరకద్ర, జూన్ 4 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా భారత జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ

విజయం సాధించడంతో అడ్డాకుల మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం బిజెపి కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి, నాయకులు చెన్న గౌడ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, కావలి రవి, శ్రీనివాసులు, సునీల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శివ, యశ్వంత్, రాజు, గణేష్, పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 04 (ప్రజా జ్యోతి): గురువారం తెల్లవారుజామున దాసర్ దొడ్డి గ్రామ

సమీపంలో ఉన్నటువంటి వర్కూర్ పెద్ద వాగు నుండి అక్రమంగా కొందరు వ్యక్తులు ఇసుక రవాణా చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో మాగనూర్ పోలీసులు దాడి నిర్వహించి ఒక ఇసుక ట్రాక్టర్ పట్టుకోవడం జరిగింది. నారాయణపేట జిల్లా మాగనూర్ మండల కేంద్ర పరిధిలోని వర్కూర్ పెద్దబాగు నుండి దాసర్ దొడ్డి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా వాగులో ఒక ట్రాక్టర్ లో ఇసుక నింపుతున్నారని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మాగనూర్ పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన వాగులోకి పోలీసులు చేరుకొని అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని విచారించగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నామని తెలపడంతో అట్టి ట్రాక్టర్ ను మాగనూరు పోలీస్ స్టేషన్ కు తరలించి దాసర్ దొడ్డి గ్రామానికి చెందిన చిన్న రాములు అంజప్ప అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మన్నన్ తెలిపారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్ఐ హెచ్చరించారు.

-అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రైతులు ఆవేదన:

మఖ్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలంలోని వర్కూర్,వడ్వాట్, గజరందొడ్డి,మందిపల్ మరియు మఖ్తల్ మండలంలోని దాసర్ దొడ్డి, గుర్లపల్లి,చిట్యాల గ్రామాల సమీపాన ఉన్నటువంటి పెద్దవాగునుండి రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని అందువల్ల తమ పంట పొలాలు పాడవుతున్నాయని, వాగు నుండి ఇసుక తీయడం ద్వారా భూగర్భ జలాలు ఇంకిపోయి రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న బోర్లలో నీరు రాక రైతులు పంటలు పండించుకోలేని స్థితికి రావడం జరుగుతుందని ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని వాగు సమీపంలో ఉన్న పంట పొలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బిజెపి కార్యకర్తల సమిష్టి విజయం

దేవరకద్ర, జూన్ 4 (ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా డీ. కె అరుణ విజయం సాధించడం కార్యకర్తల సమీష్టి కృషి ఫలితమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం "ప్రజా జ్యోతి" తో

మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడాలని యువకులు, కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయడంలో సఫలీకృతులయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ నాయకత్వం అవసరమని గుర్తించి, ప్రతి ఒక్కరు బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మను గెలిపించారని, అరుణమ్మ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

చేవెళ్లలో కమల వికాసం

- కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి పై 1,72,897 ఓట్ల మెజార్టీతో కొండ గెలుపు
- 1,78 968 ఓట్లతో సరిపెట్టుకున్న బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని

చేవెళ్ల జూన్ 04(ప్రజా జ్యోతి): చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయ డంకా మోగించింది.పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై మొట్ట మొదటి సారిగా కమలం పార్టీ విజయాన్ని కైవసం చేసుకుంది. 24 రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు ఫలితాలు మొదటి రౌండ్లో 6800 ఆధిక్యంలో నిలిచి 24వ రౌండ్ వరకు ప్రతి రౌండ్లో తన ఆదిత్యతను చాటుకున్నారు. 24 రౌండ్ల ఈవీఎం ఓట్ల లెక్కింపు ముగిసే సరికి 1,67, 778 ఓట్ల మెజారిటీ సాధించారు. చేవెళ్ల పార్లమెంట్లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో (చేవెళ్ల రాజేంద్రనగర్ శేరిలింగంపల్లి ఇబ్రహీంపట్నం పరిగి వికారాబాద్ తాండూర్) ఈవీయంలో పోలైన ఓట్లు 16,55,193 పోలవ్వగా పోస్టల్ బ్యాలెట్ 19,397 ఓట్లు కాగా మొత్తం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో 16,75 572 ఓట్లు పోలయ్యాయి. చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గం సెగ్మెంట్లో మొత్తం పోలైన ఓట్లలో ప్రధాన 3 పార్టీల అభ్యర్థుల వారిగా బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ఈవీఎం ఓట్లు 1,77,540 పోస్టల్ బ్యాలెట్1428 కలిపి 1,78 968 ఓట్లు

పోలవ్వగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డికి ఈవీఎం ఓట్లు 6,30,861 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 6,124 కలిపి మొత్తం 6,36,985 ఓట్లు పోలయ్యాయి. బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఈవీఎం ఓట్లు 7,98,517 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 11,367 పోలై మొత్తం 8,09882 ఓట్లు పోలయ్యాయి. ఈ మొత్తం 1,72,897 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నోటాకు 6 వేల 308 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ 19,397 ఓట్లు పోలవ్వగా 221 ఓట్లు తిరస్కరించబడ్డాయి. ఇందులో చేల్లని ఓట్లు 110 ఉన్నాయి. పొలింపక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికలు రిటర్నింగ్ అధికారి శశాంక గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అధికారికంగా అందజేశారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిజెపి గెలుపు చాలా కఠినమని ఎందుకంటే చేవెళ్లలో ఒకసారి కూడా బిజెపి పార్టీ నుంచి ఎవరు ఎమ్మెల్యేగా ఎంపీగా గెలవలేరని కార్యకర్తల సమస్య కృషితోనే ఈరోజు బిజెపి పార్టీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల ముస్లిం మైనార్టీలకు బిజెపి పార్టీ వ్యతిరేకమని దుష్ప్రచారం చేసిందని కానీ వాళ్ళ మాటలు ముస్లిం మైనార్టీలు పట్టించుకోలేదన్నారు. పోలేదన్నారు బిజెపి సిద్ధాంతం సబ్కా సార్ సబ్క వికాస్ అని అది చేవెళ్లలో జరిగిందన్నారు. చేవెళ్ల ప్రజలు ఎంతో చైతన్యవంతులని మోడీ దేశానికి సరైన నాయకుడు అని ప్రజలు విశ్వసించాలని అన్నారు. మూడు నెలలుగా తన ఎన్నిక ప్రచారానికి సహకరించిన బిజెపి, బీజేవైఎం అనుబంధ సంఘాల నాయకులకు చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉ ంటూ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఆనందోత్సవాల్లో బిజెపి శ్రేణులు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందడంతో పార్టీ నాయకులు తన ముగ్గురు కుమారులతో వర్గాలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఓటమిని అంగీకరించిన కాంగ్రెస్ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి అధికారులు మీడియా పాయింట్ వద్ద 10 వ రౌండ్ ఫలితాలు తెలుపగా కౌంటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చి తన ఓటమిని అంగీకరించారు. హైదరాబాదులో బిజెపి పార్టీకి ఎక్కువ ఓట్లు పోలయ్యాయన్నారు. ఎన్నికల్లో తమ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో మోడీ హవా నడవడమే ఓటమికి కారణమని మరి ఇతర కారణాలు లేవు అన్నారు.

శిథిలావస్థలో మిని బస్ డిపో...

*15 ఏళ్ల క్రితం ప్రారంభం చేసి వదిలేశారు
*ప్రభుత్వాలు మారినా బస్ డిపోకు మోక్షం లేదు
*తీరని ఏటూరు నాగారం సబ్ డివిజన్ వాసుల కల
*గతంలో అసెంబ్లీ లో బస్ డిపో పీ మాట్లాడిన మంత్రి సీతక్క పైనే ఆశలు

ఏటూరునాగారం,జూన్ 4(ప్రజా జ్యోతి): పదిహేనేళ్ళ క్రితం ఏటూరునాగారం లోని ఆకులవారి ఘనపురం లో జాతీయ రహదారి 163 పక్కన ప్రారంభం చేసిన మిని బస్ డిపో కల గానే మిగిలింది.అపుడు కొన్ని నెలల పాటు నిర్వహణ చేసి తర్వాత నుంచి ఇప్పటివరకు మూసివేసి వుంది.

అపుడు దాదాపు 5 ఎకరాల స్థలంలో చుట్టూ ప్రహరీగోడ కట్టి మినీ బస్ డిపో ఏర్పాటు చేశారు.ప్రయాణికులంకోసం టాయి లెట్స్ కూడా ఏర్పాటు చేసి 10 కి పైగా బస్ లను కూడా ఇక్క డ వుంచి నడిపించారు. ఆ తర్వాత ఏళ్ల తరబడి మూసివే యడం తో అప్పుడు కట్టిన భవనాలు శిథిలవస్థకు చేరాయి.ప్ర హరీ గోడ ముందు వైపు చాలా వరకు కూలిపోయింది. లోపల పెద్ద పెద్ద చెట్లు పెరిగి అధ్వానంగా మారింది.దీంతో పాటు మందు బాబులకు అడ్డాగా మారింది. డిపో గేట్ల లో ఒకటి కన్పించడం లేదు.కొందరు పశువులను బస్ డిపో ఆవరణలో మేపుతున్నారు కూడా.

బస్ డిపోతో ఏటూరు నాగారం అభివృద్ధి కి అడుగులు...

ములుగు జిల్లాలో ములుగు తర్వాత కీలకమైన భౌగోళిక ప్రాం తం ఏటూరు నాగారం సబ్ డివిజన్ ను మారింది.దీంతో రవా ణా పరంగా టూరిజం పరంగా కేంద్ర బిందువుగా వుంది. ఇ టు వాజేడు ,వెంకటాపురం, మంగపేట, తాడ్వాయి, కన్నాయి గూడెం ల తోపాటు ఛత్తీస్గఢ్ వెళ్లంటే ఏటూరు నాగారం మీద నుంచే వెళ్ళాలి.దాదాపు పదేళ్ల క్రితం నేషనల్ హైవే లేనపుడు ఛత్తీస్గఢ్ లేదా వాజేడు వెంకటాపురం వైపు వెళ్ళాలంటే భద్రా చలం మీదుగా వెళ్ళేవారు.లేదు గోదావరి ని కలి ండకన వెళ్ళే వారు.ఇపుడు అలాంటి కష్టాలు లేవు. కనుక ఛత్తీస్గఢ్ రాష్ట్రవా సులు ఎటూరు నాగారంఅభయారణ్యం మీదుగా తక్కువ సమయం లో తక్కువ ఖర్చు తో హైదరాబాద్ లాంటి ప్రాం తాలకు పొద్దున వెళ్లి సాయంత్రం వస్తున్నారు.

పెరిగిన భూముల ధరలు..

సబ్ డివిజన్గా ఏటూరు నాగారం గా ప్రభుత్వం ఏర్పాటు చే యాలని ప్రకటన చేయడం తో ఇక్కడ పక్క మండలాలు, జిల్లాల నుంచి భూములు కొని బహుళ అంతస్తుల బిల్డింగ్స్ కడుతున్నారు.గుంట 25 లక్షలు పైగా కొంటున్నారు కొం దరు. ఇక్కడ బస్ డిపో సేవలు మళ్ళీ మొదలు పెడితే ఏటూ రు నాగారం తో పాటు పక్కన ఆరు మండలాలు బస్ సౌకర్యం మెరుగ్గా చేయవచ్చు . అలాగే బస్ వెళ్ళని గ్రామాలను గుర్తిం చి వాళ్లకు కూడా బస్లు వెళ్ళేలా చర్యలు తీసుకోవచ్చు. ప్ర స్తుతం వరంగల్ 2 డిపో బస్ లను ఏటూరు నాగారం మీదు గా మిగతా ప్రాంతాలకు నడిపిస్తున్నారు. ఎక్కువ ఆదాయం కూడా వరంగల్ 2 డిపో కు ఇక్కడ నుంచే వస్తోంది. అయి నప్పటికీ సరైన సమయంలో బస్ లు లేక ఇబ్బందులు పడు తున్నారు.ఇక్కడే బస్ డిపో వుంటే సబ్ డివిజన్ మొత్తం తో పాటు ములుగు, హన్మకొండ తో పాటు ఛత్తీస్గఢ్,భద్రాచలం వంటి ప్రాంతాలకు అవసరాన్ని బట్టి బస్ లను నడిపించి రవాణా సౌకర్యం కల్పించడం తో పాటు ఆదాయం కూడా పెం చుకోవచ్చు. డిపో ఏర్పాటు అయితే స్థానికులకు జాబ్స్ వస్తాయి. వ్యాపారాలు కూడా పెరుగుతాయి.

మంత్రి సీతక్క పైనే ఆశలు అన్నీ...

గత ప్రభుత్వాలు ఏం చేసిన చేయకపోయినా ప్రస్తుతం ములు గు ఎంఎల్ఏ సీతక్క మంత్రి గా ఉండడం ఏటూరునాగారం మినీ బస్ డిపో మళ్ళీ ప్రారంభ అయ్యేలా చేసే అవకాశం వుంది.సీతక్క గెలుపులో ఏటూరు నాగారం సబ్ డివిజన్ మం డలాల పాత్ర చాలా ముఖ్యమైంది.అందుకే ఆమె ఎన్నికల హడావుడి తగ్గాక బస్ డిపో ఏర్పాటు గురించి తగిన కార్యాచ రణ ప్రణాళికను సిఎం తో కలిసి తీసుకోవాలని సబ్ డివిజన్ వాసులు కోరుతున్నారు.

జనగామ జిల్లా పేరు మార్పు చేయకుండా చూడాలని మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి జేఏసీ వినతి పత్రం

జనగామ జూన్ 04 (ప్రజా జ్యోతి): జనగామ జిల్లా ఏర్పడి 8సం,, లు పూర్తి కావస్తుంది. కునగాలు జిల్లా ఏర్పాటుకు వందల మంది ఉ ద్యమకారులు త్యాగాలు చేసి, కేసులు బరించి, జైలుకి వెళ్లి సంబండ వర్గాల మద్దతుతో జిల్లా సాదించాము. ఇట్టి జనగామ జిల్లా అభివృద్ధి కోసం 8సంలుగా జనగామ ప్రజలు వేచి చూస్తున్నా, ఇప్పట వరకు అభివృద్ధి శున్యం మరియు జనగామ అంటే తెలంగాణ తొలి అమ రుడు దొడ్డి కొమురయ్య, వీరనారి చాకలి ఐలమ్మ, బహుజన వీరుడు సర్వాయి పామన్న, షేక్ బందగి, ఉగ్గ కత చుక్క సత్తయ్య, సుద్దాల హనుమంతు, బమ్మెర పోతన, నల్ల నర్సింహులు, పాల్కురి సోమనా థుడు లాంటి ఎదరో చరిత్ర వీరులు గుర్తుకు వస్తారు. ఇంత గొప్ప జన గాను జిల్లాను అభివృది చేయడం పక్కనపెట్టి పేరు మార్పు అనే అం శంతో ఇక్కడి ప్రజలను తీవ్రంగా అవమానించే చర్యలు చేస్తున్నారు. కావున జనగామ గౌ మ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి జనగాను జిల్లా పేరు మార్పు కాకుండా ప్రజల ఆకాంక్షకు అనుగు ణంగా పని చేయలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయ కులు గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, సల్ల మహేష్, ఆసర్ల సుభాష్, చిటు కుల అశోక్, పవన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ డివిజన్ స్థాయిలో ఉత్తమ అవార్డు

జనగామ జూన్ 04(ప్రజాజ్యోతి): జనగామ డివిజన్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగిగా అవార్డు అందుకున్న బచ్చన్నపే ట ఏఈ రాజ్ కుమార్ మరియు జనగామ అకౌంట్ ఆఫీసర్ గోపాల్ రె డ్డి డివిజన్ ఆఫీసులో గౌరవనీయులైన సాధార్లల్ సీజీమ్ , డైరెక్టర్ ప్రా జెక్ట్ ఇంచార్జ్ ప్రత్యేకంగా జనగామ డివిజన్ ఆఫీస్ కి వచ్చి అభినం దించారు ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ ఎస్సీ మరియు లక్ష్మీనా రాయణ రెడ్డి డిఈ వేణుగోపాల్ ఏడి మరియు ఏఈలు సిబ్బంది పా ల్గొన్నారు అదేవిధంగా ఇట్టి మీటింగ్లో సెల్ఫ్ రీడింగు మరియు 100% డిజిటల్ పేమెంట్స్ మొబైల్ యాప్ లో ఎలా చేయాలో అవగాహన కల్పించారు మరియు డివిజన్ యొక్క పెండింగ్ పనులు కమర్షియల్ సర్వీసులు, రైతుల అగ్రికల్చర్ వర్కుల గురించి ప్రాజెక్టు పనుల గురిం చి ప్రత్యేకంగా రివ్యూ చేశారు.

చిటకోడూరు వాగు మీద బ్రిడ్జి నిర్మించాలి

జనగామ జూన్ 04 (ప్రజా జ్యోతి): జనగామ లో ఎమ్మెల్యే పల్లా రా జేశ్వర్ రెడ్డి ని జనగామ మండలం లో నీ చౌడారం, చిటకోడూరు, మరి గడి తదితర గ్రామాల యువకులు కలిసి చిటకోడూర్ వాగు మీద బ్రిడ్జి నిర్మించాలని అన్నారు.గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కు చీటకోడూర్ వాగు మీద ఉన్న కల్వర్టు ఒకవైపు కూలిపోవడం జరి గిందని ఈ సంవత్సరం భారీ వర్షాలు పడితే కల్వర్టు కొట్టుకుపోయే ప్ర మాదం ఉన్నదని. ఈ దారి గుండా 10 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారని,జనగామ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యా లయంకు వెళ్ళే ఏకైక దారి అని అన్నారు.ఈ కార్యక్రమం లో చిటకో డూర్ బ్రిడ్జి సాధన సమితి సభ్యులు యాసారపు కరుణాకర్, సలేంద్రీ కొమురయ్య,గోసుల శ్రీనివాస్, మౌనిక,రమేష్, కూరాకుల నాగరాజు, యాసారపు వెంకటేష్,ప్రవీణ్,రాజు,మధు,మునిగే రాజు,మన్నె కార్తీక్, నాగారపు ప్రవీణ్,ముక్క విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్ ఫలితాలలో సత్తా చాటిన వివేకవర్ధిని విద్యార్థి

కేసముద్రం, జూన్ 04(ప్రజా జ్యోతి): ఇటీవల ప్రకటించిన పాలీ సెట్ ఫలితాలలో మండలంలోని శ్రీ వివే కవర్ధిని హైస్కూల్ వి ద్యార్థి కంది శివకుమార్ రాష్ట్రస్థాయిలో ఎంపీసీ విభాగం లో 93వ ర్యాంకు సాధిం చినట్లు పాఠశాల కరస్పాం డెంట్ చిర్ర యాకాం తం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పా ఠశాలలో ఉత్త మ ర్యాంకు సాధించిన వి ద్యార్థిని సన్మానించారు. అనం తరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అనేక రకాల పోటీ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విధంగా శిక్ష ణ ఇస్తున్నట్లు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూల్ సీడ్ వడ్ల విత్తనాలతో మోసపోయిన రైతులు

* 37 ఎకరాల నష్టం,
* నష్టపరిహారం ఇప్పించాలని వేడుకొంటున్న రైతులు

శాయంపేట జూన్ 4 ప్రజా జ్యోతి : కర్నూల్ సీడ్ వడ్ల విత్త నాలు వేసి మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పలువురు రైతులు నష్టపోయారు. వరి పంట వేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పొట్ట దశకు రాలేదని రై తులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం శాయంపేట ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించి గోడును వెల్లబోసుకున్నారు. మై లారం గ్రామానికి చెందిన శ్రీరాముల నరేష్ ఏజెంట్, హు జురాబాద్ మండలం బోర్న పల్లి గ్రామానికి చెందిన వజ్జి న పల్లి మొగిలి అనే ఇద్దరు సంయుక్తంగా కర్నూల్ సీడును 15 మంది రైతులకు 35 బ్యాగులు ఇచ్చినట్లు పేర్కొన్నా రు. మంచి ఫలితం ఉంటుందని నమ్మబలికినట్లు తెలిపా రు. జనవరిలో విత్తనాలు వేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. వారు చెప్పిన పద్ధతి ద్వారానే వరి నారు వేసినట్లు తెలిపారు. పక్కన ఉన్న వేరే రైతుల పంట పొలాలు మంచి దిగుబడి వచ్చిందని, కానీ మేము వేసిన వరి నారు ఇప్పటి వరకు పచ్చగా ఉండి పొట్ట దశకు రాలేదని అన్నారు. వర్షా కాలం మొదలు కావడం వల్ల మేము వేసిన వరి పంట చేతి కి వచ్చే పరిస్థితి లేదు. మేమందరం 37 ఎకరాలలో తీవ్రం గా నష్టపోయాం. ఏజెంట్లకు, కంపెనీ యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ వారు స్పందించడం లేదు. సంబంధి త అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని మా కు న్యాయం చేయాలని రైతులు వేడుకున్నారు. విచారణ జరిపి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రైతులు గడ్డమీది కర్ణాకర్, నాలికె మధుసూదన్, అంబాల మల్లయ్య, బుర్రి మహేందర్, అన్నెబోయిన ర ఘుపతి, నాలికే మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటాం

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,

శాయంపేట జూన్ 4 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీపై నమ్మకముతో ఓట్లు వేసిన ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుం టామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎంపీగా కాంగ్రె స్ అభ్యర్థి కడియం కావ్య ఘన విజయం సాధించడంతో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలో బాణ సంచా కాలుస్తూ, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుం టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎ ఎం సి మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి మండల నాయకులు చిందం రవి బుజ్జన్న సాంబయ్య రఫీ రాజు కటయ్య బాసని రవి బాసని రవి వీరన్న కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎందుకు పట్టుకున్నట్టు.. ఎందుకు వదిలినట్టు సారు...

- తహశీల్దార్ కార్యాలయానికి తరలించిన క్యాంపర్
- తరలించిన క్యాంపర్ గంటలో మాయం
- మొదటి సారి తప్పుగా భావించి వదిలేశం అంటూ చేతులు దులుపుకున్న ఇంచార్జీ తహశీల్దార్
- అధికారుల తీరుపై పలు అనుమానాలు

ఇనుగుర్తి జూన్ 04(ప్రజా జ్యోతి): ఇనుగుర్తి నుండి నెక్కొం డ వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన వీరారెడ్డి పల్లి సమీ పంలోని ఇనుగుర్తి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ గుట్ట నుం చి అక్రమంగా మట్టి తరలించడంతో శనివారం గుట్టను మింగెసిన కాంట్రక్టర్ అనే వార్తను ప్రచురించిన విషయం తెలిసిందే.వార్తకు స్పందించిన ఇంచార్జీ తహశీల్దార్ సంఘ టన స్థలాన్ని తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.మొరం రవాణా చేసే క్యాంపర్ ను తహశీ ల్దార్ కార్యాలయానికి తరలించారు.టాటా ఇటాచి ఇతర యంత్రాల వాహనాల తాళాలను స్వాధీనం చేసుకున్నారు. కాని తహశీల్దార్ కార్యాలయానికి తరలించిన వాహనం గంటలో మాయమైంది.అసలు వాహనాలను ఎందుకు పట్టుకున్నట్టు ఎందుకు విడిచిపెట్టినట్టు అనే అనుమానా లు మండల ప్రజలకు కలుగుతుంది

ఇంచార్జీ తహశీల్దార్ వివరణ...

ప్రభుత్వ గుట్ట నుంచి అక్రమంగా మొరం తరలించడం నేరమే. సమాచారం అందటంతో సంఘటన స్థలాన్ని పరిశీ లించాం.వాహనాలను తహశీల్దార్ కార్యాలయానికి తరలిం చింది నిజమే.కాని కాంట్రాక్టర్ యొక్క మొదటి తప్పుగా భావించి వదిలేయడం జరిగింది.తిరిగి మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటాం.

కేసముద్రం విలేజ్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

కేసముద్రం, జూన్ 04(ప్రజా జ్యోతి): మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రం విలేజ్ లో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలెపల్లి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. గ్రామ కూడలిలో బాణసంచా కాల్చి, మిఠాయిలను పంపిణీ చేసుకొని వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలెపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కు భారీ మెజార్టీ ఇచ్చిన ఓటర్లందరికి, విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపీ బలరాం నాయక్ ఆధ్వర్యంలో, అసెంబ్లీ నియోజ కవర్గంలో ఎమ్మెల్యే మురళి నాయక్ సారధ్యంలో గణనీయ మైన అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాసు సారంగం, సం కేపల్లి నారాయణరెడ్డి, కాటం రాంరెడ్డి, బుర్ర నాగిరెడ్డి, వే ముల వెంకటరెడ్డి, కొమ్ము శ్రావణ్, కనుకుల రాంబాబు, కొ ల్లూరి శ్రీశైలం, కొంతం కోటేశ్వర్, చినుముల ఉపేంద్ర చారి, ఆరెందుల శ్రీనివాస్, నిమ్మల రామకృష్ణ, గుండు అశో క్, గుండు సాయిలు, ఎస్.కె జాఫర్, మడిపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అతివలకు భరోసా ఆరోగ్య మహిళ

వెంకటాపురం జూన్ 4 (ప్రజాజ్యోతి) ములుగు జిల్లా వెంకటా పురం మండలం అనారోగ్య సమస్యలను ఆదిలోనే అడ్డుకట్ట వే స్తూ ఆరోగ్య మహిళ కార్యక్రమం అతివలకు భరోసాగా నిలు స్తుందని వైద్యాధికారి భవ్య శ్రీ అన్నారు. మంగళవారం పి హెచ్ సి ఎదిర దావఖానాలో ఆరోగ్య మహిళా క్లినిక్ నిర్వహిం చారు.పలు గ్రామాలకు చెందిన 105 మంది మహిళలను పరి శీలించి అవసరమైన మందులు అందజేశారు.32 మంది రక్తన మూనాలను సేకరించి రోగ నిర్ధారణ కోసం జిల్లా కేంద్రంలోని టీడీ హబ్ కు పంపినట్లు తెలిపారు. అనంతరం ఆశా దినోత్స వాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందికి జాతీయ ఆ రోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పనితీ రును మెరుగు పరుచుకోవాలని సూచించారు.

మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ఘన విజయం

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే0 4 (ప్రజా జ్యోతి): మహబూ బాబాద్ పార్లమెం ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పో రిక బలరాం నాయక్ కవిత పై భారీ మెజార్టీతో గెలు పొందారు ఉద యం 8 గంటల నుంచి ఓట్ల లెక్కిం పు సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాలలోజరుగుతున్న సమ యంలో మెజారిటీ ప్రతి రౌండ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బల రాం నాయకు రావడంతో మ ధ్యాహ్నం 12 గంటల సమ యంలో బి ఆర్ఎస్ అభ్యర్థి కవిత తొమ్మిదో రెండు ముగిసే సమయానికి ఎన్నికల కౌంటింగ్ నుంచి వెళ్లిపోయారు బలరాం నాయక్ కవితపై 349165ఓట్ల ఘనవిజయం సాధించారు బిజెపి పార్టీ అభ్యర్థి సీతారం నాయ క్ మూడో స్థానానికి పడిపోయారు.

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం, రుద్ర హోమం

వర్ధన్నపేట/ఐనవోలు జూన్ 04 (ప్రజా జ్యోతి): ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము నందు మంగళవారం మా సశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రుద్ర హోమం,శ్రీ స్వామి వారి కళ్యాణం,ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించడం జరిగిన ది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు దంపతులు, దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకులు అయినవోలు మధు కర్ శర్మ వేదపండిట్ గట్టు పురుషోత్తం శర్మ మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

తుంగతుర్తి జూన్ 4 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా హస్తం హవా వీయడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. అందులో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో ని తెలంగాణ తల్లి చౌరస్తాలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్

ర్యాలీ తీసి పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి ఒకరినొకరు స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు పట్టం కట్టడం ఎంతో ఆనందంగా ఉందని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే నేటి కాంగ్రెస్ పార్టీ హవా అని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కష్టపడ్డారని ఆ కష్టానికి ఫలితమే ఈ అధికారమని కొనియాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామేల్ కు ఇచ్చిన మెజార్టీ కంటే చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎక్కువ మెజార్టీ ఇవ్వడం సంతోషకరంగా ఉందని అందుకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తదన్న నమ్మకం ఉందన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ కొరకు శ్రమించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద వృద్ధురాలికి సహాయం చేయండి మహాప్రభు

కనీసం కూడు,గూడు గుడ్డ లేని స్థితిలో వృద్ధురాలు సహాయం చేయాలని ప్రజాప్రతినిధులకు అభ్యర్థన

చింతపల్లి జూన్ 04 (ప్రజాజ్యోతి)
వృద్దులకు సేవచేస్తే దైవానికి సేవ చేసినట్లు అవుతుందన్నారు పెద్దలు,కానీ ఇప్పుడు తల్లితండ్రులే పిల్లలకు భారమవుతున్నారు,నిత్యం ఎక్కడో ఒక చోట ఇలా సమస్య అరుదుగా చూస్తూనే ఉన్నాము.కానీ ఇక్కడ వృద్ధురాలే ఒంటరి జీవితాన్ని గడుపుతుంది.చింతపల్లి మండలంలోని తీర్మాలపురం గ్రామంలో చెట్టిపల్లి ముత్తమ్మ

వృధ్యాపంతో కొట్టుమిట్టాడుతుంది.ముత్తమ్మ భర్త వెంకయ్య గత 18 సంవత్సరాల క్రితం ఆరోగ్యం బాగలేక మృతి చెందాడు.దీంతో ముత్తమ్మ దుక్కుతోచని స్థితిలో ఉండిపోయింది. ఉన్న కూతురుని గత 20 సంవత్సరాల క్రితం వివాహం చేసి అత్తోరింటికి పంపింది. కానీ కొన్నాలకే ముత్తమ్మ భర్త మరణించడంతో అనాధగా మిగిలింది. ఉన్న భర్త కట్టిన తాటికమ్మల గుడిసేలోనే జీవనం సాగిస్తోంది.కానీ కాలం కన్నెర్ర చేసింది ఉన్న కొద్దిపాటి గుడిసె అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో వానోస్తే లోడలోడ, గాలొస్తే గలగల అన్నట్లుగా మారింది. పని చేయడానికి శరీరం సహకరించదు,ఉండటానికి ఇల్లులేదు తిందామన్న చేతిలో పైసలు లేవు ఇలా చెప్పుకుంటూ పోతే ఆ వృద్ధురాలి బాధ వర్ణతీతంగా ఉంది. వచ్చే పించన్ డబ్బులతో ఆరోగ్యం చూపించుకోవడం కోసం మందులకె సరిపోవు మరి జీవనం సాగించడం ఎలా అంటూ వృద్ధురాలు ముత్తమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది.ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వృద్ధురాలికి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సైకో పాలనకు చరమగీతం పాడిన ఆంధ్ర ప్రజలు

కోదాడ టౌన్ జూన్ 4 (ప్రజా జ్యోతి)
ఆంధ్రప్రదేశ్లో సైకో పాలనకు చరమగీతం పాడి తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తీసుకువచ్చిన ఆంధ్ర ప్రజలందరికీ వందనాలు తెలియజేస్తూ మంగళవారం కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలను కోదాడ క్రాస్ రోడ్ ఎన్టీఆర్ విగ్రహం పూలమాలలు వేసి పెద్ద ఎత్తున జరుపుకున్నారు. తెలుగుదేశం కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాంబులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మత్తినేని సైదేశ్వర రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చి అన్న క్యాంటీన్ మూసివేసి ప్రజా నేత చంద్రబాబును జైల్లో పెట్టి రాజధాని లేని రాష్ట్రం గా మార్చిన సైకో జగన్ వైయస్సార్ పార్టీని ఓడించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గుండ్లపల్లి సురేష్, తెలుగుదేశం రాష్ట్ర సెక్రటరీ భయ్యా నారాయణ ,కోడె వాసు, కోదాడ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, చాపల శ్రీను, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, రేవంత్ రెడ్డి, ముత్తవరపు కోటేశ్వరరావు, హరి, రామ్మోహన్, హబీబ్, కొత్త రాంబాబు, ముండ్ర రామారావు, ముండ్ర రవి, బాబా, రామయ్య, సహదేవ్, రాంబాబు, రోశయ్య,సుబ్బారావు ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో జగన్ రికార్డు క్రాస్ చేసిన రఘువీర్ రెడ్డి

నిడమనూరు, జూన్ 04(ప్రజాజ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో నల్లగొండ అభ్యర్థి అత్యధిక మెజారిటీ సాధించి, తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజారిటీ సాధించిన వ్యక్తిగా రికార్డు నమోదు చేసుకున్నారు. గతంలో జగన్ పేరుపై ఉన్న ఈ రికార్డును ఇప్పుడు రఘువీర్ రెడ్డి బీట్ చేశారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో భాగంగా నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించారు. నల్లగొండ లోక్ సభ స్థానం నుంచి దాదాపు 5.51 లక్షలకు పైగా మెజారిటీ సాధించి తెలుగు రాష్ట్రాల్లో భారీ మెజారిటీ సాధించిన వ్యక్తిగా రికార్డు తన ఖాతాలో వేసుకున్నారు. -2011లో జగన్ కడప లోక్ సభ ఉప ఎన్నికల్లో భాగంగా 5.43 లక్షల మెజారిటీ సాధించి, తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక మెజారిటీ సాధించిన ఎంపీగా రికార్డు తన పేరుపై నమోదు చేసుకోగా.. ఈ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి ఆ రికార్డును బ్రేక్ చేశాడు. ఇదిలా ఉండగా ఈ రికార్డులు నమోదు చేసిన ఇద్దరు కూడా కాంగ్రెస్ సీనియర్ నాయకుల వారసులే కావడం గమనార్హం. ఒకరు మాజీ సీఎం, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు కాగా.. మరోకరు కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి కుమారుడు. అంతేగాక నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో అత్యదిక మెజారిటీ సాధించింది కూడా రఘువీర్ రెడ్డే కావడం విశేషం. 1952 లో నల్గొండ పార్లమెంట్ నుంచి కమ్యూనిస్టు అభ్యర్థి రావి నారాయణరెడ్డి 3,09,162 ఓట్లు ఆధిక్యత సాధించగా.. మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి 5.51 లక్షల మెజారిటీతో ఆ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నారు.

ముచ్చటగా మూడోసారి మోడీ

:గణనీయంగా తెలంగాణలో పుంజుకున్న బిజెపి

:2028లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కాయం:డా,, అంజి యాదవ్

కోదాడ టౌన్ జూన్ 4 (ప్రజా జ్యోతి)
కోదాడ,జూన్ 04:దేశ చరిత్రలోనే రికార్డు బద్దలు కొట్టి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవుతున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డా,, మల్లెబోయిన అంజి యాదవ్ యాదవ్ అన్నారు. నేడు దేశవ్యాప్తంగా వెలువడుతున్న ఫలితాలను దృష్టిలో పెట్టుకొని కోదాడ పట్టణంలోనే అంజి యాదవ్ నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి చూసుకుంటే నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి మూడోసారి ప్రధాని అయిన ఘనత నరేంద్ర మోడీది అని అన్నారు. గణనీయంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పుంజుకుందని అధికార పార్టీకి ధీటుగా ఎంపీ స్థానాలు సాధించడంలో బిజెపి విజయం సాధించిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు,ఇప్పుడు పాలిస్తున్న పాలకుల మాయ మాటలు ఇక నమ్మే పరిస్థితి లేక బిజెపికి మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాబోయే 2028 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు.దేశంలో మూడోసారి బిజెపికి ఇంత గణనీయమైన ఏమైనా మార్పు రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ

ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ప్రజలు మూడోసారి పట్టం కట్టారని అన్నారు.కోదాడ నియోజకవర్గంలో గత ఎన్నికలతో పోల్చుకుంటే గణనీయంగా బిజెపి ఓటు బ్యాంకు గ్రామస్థాయి నుండి పెరిగిందని గుర్తు చేశారు.అనంతరం ప్రభుత్వ హాస్పటల్ నుండి రంగా థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాణాల సాయి శర్మ,బుర్ర నవీన్,రౌత్ కళ్యాణ్,బ

సైకో పాలనకు చరమగీతం పాడిన ఆంధ్ర ప్రజలు

కోదాడ టౌన్ జూన్ 4 (ప్రజా జ్యోతి)
ఆంధ్రప్రదేశ్లో సైకో పాలనకు చరమగీతం పాడి తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తీసుకువచ్చిన

ఆంధ్ర ప్రజలందరికీ వందనాలు తెలియజేస్తూ మంగళవారం కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలను కోదాడ క్రాస్ రోడ్ ఎన్టీఆర్ విగ్రహం పూలమాలలు వేసి పెద్ద ఎత్తున జరుపుకున్నారు. తెలుగుదేశం కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాంబులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మత్తినేని సైదేశ్వర రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చి అన్న క్యాంటీన్ మూసివేసి

ప్రజా నేత చంద్రబాబును జైల్లో పెట్టి రాజధాని లేని రాష్ట్రం గా మార్చిన సైకో జగన్ వైయస్సార్ పార్టీని ఓడించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గుండ్లపల్లి సురేష్, తెలుగుదేశం రాష్ట్ర సెక్రటరీ భయ్యా నారాయణ ,కోడె వాసు, కోదాడ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, చాపల శ్రీను, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, రేవంత్ రెడ్డి, ముత్తవరపు కోటేశ్వరరావు, హరి, రామ్మోహన్, హబీబ్, కొత్త రాంబాబు, ముండ్ర రామారావు, ముండ్ర రవి, బాబా, రామయ్య, సహదేవ్, రాంబాబు, రోశయ్య,సుబ్బారావు ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీ తో, గెలుపొందిన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 4 (ప్రజాజ్యోతి)

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో,తన సమీప ప్రత్యర్థి బీజేపీ పార్టీ,ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య,గౌడ్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,2,22,249ఓట్ల భారీ మెజారిటీ తో ఎంపీ సీటు ను కైవసం చేసుకోవడం జరిగింది. అనంతరం భువనగిరి పట్టణం లో కార్యకర్తల నడుమ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ లో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ మాట్లాడుతూ ఇన్ని రోజులు విశ్రాంతి లేకుండా నా గెలుపు కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు.మహిళా నాయకులకు యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు ముఖ్యం గా ముస్లిం మైనారిటీ మరియు ఇతర వర్గాల నాయకులకు కార్యకర్తలకు పేరు పేరున శిరస్సు వంచి ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా నన్ను ఓడగొట్టడానికి బి ఆర్ ఎస్ బీజేపీ,కలిసి విశ్వ ప్రయత్నాలు చేశాయని,కెసిఆర్ తన ఆత్మ గౌరవాన్ని బీజేపీ కి తాకట్టు పెట్టిన ప్రజలు మాత్రం తనకే పట్టం కట్టారని అన్నారు. ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తాను మాట ఇచ్చానని ఎట్టి పరిస్థితి లో చామలను ఎంపీ గా గెలిపించి తీరుతామణి అన్నట్టే తడువుగా తన మాటను,నమ్మి తన నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎంపీ అభ్యర్థి చామల ను గెలిపించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయోత్సవ ర్యాలీ లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్,కుంభం కీర్తి రెడ్డి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ అసెంబ్లీ అధ్యక్షులు,అవేస్ చిస్తీ,డీసీసీ కార్యదర్శి ఎండీ మజహర్ పీసీసీ,కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్,తంగెళ్లపల్లి రవి కుమార్,మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ బర్రె జహంగీర్ మైనారిటీనాయకులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఎండీ సిరాజ్,ఎండీ గయాజ్,రఫీ యొద్దీన్ ఘోరి,వాహెద్ మంగ,ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

తుంగతుర్తి జూన్ 4 (ప్రజా జ్యోతి)
భువనగిరి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడంతో మంగళవారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో ఆ

పార్టీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల నాయకులు గుగులోతు భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ తీసి బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్ కు జై కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు కాలు, కాంగ్రెస్ శ్రేణులు బిక్కి కృష్ణ, శ్రీను, కాలు, భగవత్, సైదులు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం విజయంతో పోచంపల్లిలో సంబరాలు

భూదాన్ పోచంపల్లి, జూన్ 04 (ప్రజాజ్యోతి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు భైరు లక్ష్మయ్య గారి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పలువురికి స్వీట్ల పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ

కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాల నరసింహ మండల పార్టీ అధికార ప్రతినిధి ఆకుల సత్యం పట్టణ శాఖ ఉపాధ్యక్షులు కుక్కల మహేష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లందాస్ బక్కయ్య చిలువేరు గోవర్ధన్ కృష్ణ పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం

భూదాన్ పోచంపల్లి, జూన్ 4 (ప్రజాజ్యోతి) భువనగిరి పార్లమెంటు స్థానంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జై కొడుతూ నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తడక రమేష్ భోగ విష్ణు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్

భువనగిరి,జూన్ 4 (ప్రజాజ్యోతి)
భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిచిన సందర్భంగా భువనగిరి పట్టణం లో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ లో పాల్గొని,శుభాకాంక్షలు తెలిపిన 16వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ లు వన్ సైడ్ ఓట్లు వేయడం వలన ఈరోజు బీజేపీ పార్టీ ని ఓడించి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం సాధించారని,ఏకపక్షం గా ఓట్లు వేసిన ముస్లిం మైనారిటీ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ ల సమస్యలు తీర్చాలని ఎంపీ కోరగా సానుకూలంగా స్పందించిన ఎంపీ ఖచ్చితంగా ముస్లిం మైనారిటీ ల సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు.ఈ విజయోత్సవ ర్యాలీ లో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ మైనారిటీ నాయకులు,ఎండీ సిరాజ్, ఎండీ గయాజ్,ఎండీ అవేస్ చిస్తీ,ఎండీ మజహర్ అన్సారీ ఎండీ వాహెద్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టీంలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేత

– డాక్టర్ ఎంఏ హకీమ్ మాజీ కో–ఆప్షన్ సభ్యులు

కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి, పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారంలో మాజీ మండల ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎం ఏ హకీమ్ అధ్వారంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. నాలుగు. టీమ్స్. ఐదవ టీమ్స్ ఫైనల్ ఆడడం జరిగింది. ఫైనల్ టీం. గెలిచిన. మ్యాన్ అఫ్ ది మ్యాచ్. అమీర్. మ్యాన్ ఆఫ్ ద సిరీస్. బబ్లుకు. బెస్ట్ బౌలర్. సతీష్. కు. శాలువాతో సన్మానించారు. ఫస్ట్ విన్నర్ 3000 వేల రూపాయలు. పారితోషికం ఇవ్వడం జరిగింది. సెకండ్ విన్నర్ 2000 రూపాయలు పారితోషికం ఇవ్వడం జరిగింది. తాడు విన్నర్ కు 1000. రూపాయలు పారితోషికం. ఇవ్వడం జరిగింది. ఫైనల్ మ్యాచ్లో విన్ అయిన క్రికెట్ జట్టుకు స్పోర్ట్స్ కిట్టు కోసం 5000. రూపాయలు డొనేట్ చేయడం జరిగింది. అలాగే సెకండ్ విన్ అయిన టీంకు కూడా క్రికెట్ స్పోర్ట్స్ కిట్టు కోసం ఐదు వేల రూపాయలు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జలపల్లి అధ్యక్షుడు. కే ధనరాజ్. మండల మైనార్టీ సెల్ నాయకుడు అబ్దుల్. వజిత్. జిల్లపల్లి ఫారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌస్. దేవి సింగ్. సేరు. డాక్టర్ సజాద్ భాయ్. సోషల్ మీడియా మహమ్మద్ ఖాన్. ఎంపిటిసి రాములు. కోటగిరి ఉపసర్పంచ్. హర్షద్ భాయ్. నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చురుగ్గా కొనసాగుతున్న పాఠశాల అభివృద్ధి పనులు

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 04 : విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకై ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఉద్దేశం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను చురుగ్గా కొనసాగుతున్న వాటిని ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కల్లాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను గ్రామ ప్రత్యేకాధికారిగా మరియు అభివృద్ధి అధికారిగా ఆయన పనులను పరిశీలించారు. పాఠశాల ప్రారంభం సమర్పిస్తున్న సందర్భంగా పన్నులు మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని స్థానిక కార్యదర్శి నవీన్ కు సూచించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు విద్యుత్ సౌకర్యము తాగునీటి సమస్య లేకుండా పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు తదితరులు ఉన్నారు.

సంబరాలు జరుపుకున్న బీజేపీ నాయకులు

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 04: నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి(ఎంపీ) గెలుపొందడంతో రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో భారీ మెజార్టీతో అరవింద్ ఎంపీగా గెలుపొందడంతో బిజెపి నాయకులు టపాసులు కాలుస్తూ, స్వీట్లు పంచుకొని సంబరాలను ఘనంగా జరిపారు. కాబోయే కేంద్రమంత్రి అంటూ నినాదాలు చేపట్టారు. దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి మూడోసారి ముచ్చటగా ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ కిషోర్, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు చుక్క రాజు, బిజెపి జిల్లా, మండల, బూత్ స్థాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో ఘనంగా కాంగ్రెస్ నాయకుల సంబరాలు

రుద్రూర్, జూన్ 4 (ప్రజా జ్యోతి) : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్ భారీ మెజారిటీ తో గెలవడంతో మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలను జరుపుకున్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ పెద్ద ఎత్తున టపాసులు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ఓటర్లకు అరుణ్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, రాంబాబు, గంగారాం పటేల్, కర్కే అశోక్ అత్కురి మహేష్, పార్వతి ప్రవీణ్, అడప సాయిలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఏపీలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా

బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా సంబరాలు చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడంతో బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత ఎన్టీఆర్ అన్న క్యాండిన్ కూల్చివేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత భోజనని మరియు అమరావతి రైతులను మహిళలను అనేక కేసులు పెడుతూ మూడు రాజధానుల పేరుతో అమరావతి జేఏసీ నాయకులను అధికారంలో ఉన్నాము కదా అని విర్రవీగి అమరావతి రైతుల పైన మహిళల పైన లాటిఛార్జ్ చేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని నిజాంబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు చేశారు వైయస్సార్ పార్టీ నాయకులకు కేవలం కక్ష రాజకీయాలు మాత్రమే చేశారు అని ఆయన మండిపడ్డారు అసెంబ్లీలో కూడా మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారి పైన ఇష్టానుసారంగా మాట్లాడిన అటువంటి వైయస్సార్ సిపి నాయకులకు తగిన గుణపాఠం త్వరలోనే వడ్డీతో సహా ఇప్పుడు చెల్లిస్తామని ఆయన అన్నారు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచినటువంటి మా నాయకుడిని మరియు మా తల్లి భువనేశ్వరి గారిని అవమానించడం మరియు స్టీల్ డెవలప్మెంట్ కేసులో కావాలని చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి కక్ష సాధింపు చర్యలు పాల్పడ్డారని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు ఏదేమైనా కానీ వైయస్సార్ పార్టీని ఏపీ ప్రజలు బంగాళాఖాతంలో కలిపిన ఏపీ ప్రజలకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో ఇంటర్మీడియట్ విద్యనే ప్రధానం

– ఇంటర్మీడియట్ (ప్రథమ)లో రాష్ట్ర టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పూర్వ విద్యార్థినులకు సత్కారం

సిరికొండ, జూన్ 4 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని నిర్దేశించేది, జీవిత లక్ష్యాలను సాధించేందుకు ఇంటర్ మీడియట్ విద్యనే ప్రధానమని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్.నర్సయ్య అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 468/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సత్య శోధక్ పూర్వ విద్యార్థినిలు బి. శ్రీనిధి, యస్. స్నేహిత రెడ్డి లను మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.... ఉన్నత లక్ష్యంతోపాటు కృషి,పట్టుదల, ఆత్మ విశ్వాసం, దృఢ సంకల్పంతో విద్యాభ్యాసం చేస్తే గొప్ప స్థాయికి చేరవచ్చన్నారు. ఈ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్య క్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు సురేందర్, నరేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో బీజేపీ శ్రేణుల సంబరాలు

సిరికొండ, జూన్ 4 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల గెలుపోటముల ఉత్కంఠకు తెరపడింది. మంగళవారం జరిగిన ఎన్నికల లెక్కింపులో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా రెండవసారి పోటీ చేసిన ధర్మపురి అరవింద్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ధర్మపురి అరవింద్ గెలుపు లో కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, అన్ని గ్రామాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి నక్క రాజేశ్వర్ సూరునీడ గోపి బాబురావు రామస్వామి లింబాద్రి శ్రీనివాస్ నవీన్ భూమారెడ్డి జనార్ధన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎంపీగా గెలుపొందిన సురేష్ శెట్కార్‌ను కలిసిన దోమకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు

కామారెడ్డి జిల్లా దోమకొండ, 4 జూన్ (ప్రజా జ్యోతి) జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించారు. అందుకు దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సురేష్ షెట్కార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రయ్య గారి అనంతరెడ్డి, జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పన్యాల నాగరాజు రెడ్డి,ఎంపిటిసి పిరంగి రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామస్వామి గౌడ్, తాటిపల్లి శ్రీకాంత్, అబ్రబొయిన స్వామీ, పట్టణ అధ్యక్షుడు నీతారాం మధు తదితరులు పాలుగొన్నారు.

కాంగ్రెస్ గెలుపుపై పార్టీ శ్రేణుల సంబరాలు

నాగిరెడ్డిపేట్ మే 04(ప్రజా జ్యోతి) జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపొందడంతో మంగళవారం మండల నాయకులు మండల కేంద్రంలోని బోధన్ – హైదరాబాద్ ప్రధాన రహదారిపై బాణాసంచాలు కాల్చి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ విజయం అన్ని వర్గాల ప్రజల కృషితోనే సాధ్యమైందని ప్రజా పాలనా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు.జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో సురేష్ షెట్కార్ గెలిచేందుకు నిర్విరామంగా కృషి చేసిన ప్రతి నాయకునికి, కార్యకర్తకి అత్యధిక మెజారిటీతో గెలిపించిన మండల ప్రజలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, క్రమశిక్షణ కమిటీ సభ్యులు విఠల్ రెడ్డి, బోయిని విఠల్, తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి నాయకులు సుధాకర్, కిషన్ రెడ్డి ,షాహీద్ పాషా, నారాయణ్ రెడ్డి, సాయాగౌడ్, సంగయ్య, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్ గెలువడంతో సంబురాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

ఎల్లారెడ్డి జూలై– 4(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీగా సురేష్ షెట్కార్ గెలవడంతో ఆ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు చేస్తున్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మున్సిపల్ చైర్మన్ కురుముల సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్ నాగం గోపికృష్ణ, మాజీ జెడ్పిటిసి సామెల్, నాయకులు విద్యాసాగర్, వహీద్,నాగం శ్రీనివాస్, శంకర్ ,మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం కూటమి పార్టీ గెలవడం చరిత్రలో అపురూప ఘట్టం

– డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి

కోటగిరి, జూన్ 4, ప్రజా జ్యోతి. ఆంధ్రప్రదేశ్లో సారవత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అపురూపమైనటువంటి విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ జనానికి మొట్టమొదటిగా అభినందన చంద్రబాబు నాయుడు వారికి అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ నివాసి డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి అయినా అనంత పరవశం చెందుతూ ప్రపంచంలోనే తెలుగు వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు రానున్న రోజుల్లో ఆంధ్ర రాష్ట్రం సుఖ సంతోషాలతో దే ద్వీపమై వెలుగుతుందని అభివృద్ధిలో పోటీపడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలు దేశంలోనే ప్రగతి సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

జహీరాబాద్ ఎంపీగా గెలుపొందిన సురేష్ శేట్కార్

– సంబరాలు జరిపిన కార్యకర్తలు

జూన్ 4 బిచ్కుంద ప్రజా జ్యోతి పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా సురేష్ శేట్కార్ బిఆర్ఎస్ పార్టీ నుండి గాలి అనిల్ కుమార్ బీజేపీ పార్టీ, నుండి బిబి పార్టీ బరిలో నిలిచారు. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అందులో బిజెపి పార్టీ అభ్యర్థి బీబీ పాటిల్ కు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేట్కార్ కు హెూరా హెూరీగా జరిగిన ఎన్నికల్లో సురేష్ శేట్కార్ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పలు వీధుల గుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండా చేత పట్టి డప్పువాయిద్యాలు, డీజే పాటలతో, టపాకాయలు కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల చిరకాల కోరికలు తీరనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జాఫర్, నిహాల్ అలీ, సహిల్ శేట్కార్, సాయిని అశోక్, సుచిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ విజయం.. కాంగ్రెస్ నాయకుల సంబరాలు

సదాశివనగర్,జూన్ 4(ప్రజాజ్యోతి) లోక్ సభ స్థానాల ఫలితాలలో జహీరాబాద్ ఎంపీగా సురేష్ షెట్కార్ గెలుపొందడంతో సదాశివనగర్ మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం నుండి సురేష్ షెట్కార్ (కాంగ్రెస్),బి.బి పాటిల్(బీజేపీ),అనిల్ కుమార్(బీఆర్ఎస్) పోటీ చేశారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎంపీ విజయానికి కారణం అయ్యాయన్నారు.పద్మాజివాడి, అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్నదుద్దీన్,ఎర్రవటి లింగారెడ్డి,నల్ల మహిపాల్ రెడ్డి,మైనార్టీ మండల అధ్యక్షుడు సాదక్ అలీ,నాయకులు సిద్ధి రాములు, సంకరి లింగం,జలీల్,భూమేష్, బాలయ్య ,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) జూన్ 4 మండలంలోని నెహ్రూ చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బీబీ పార్టీలపై దాదాపు 45962 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ రెడ్డి గెలుపొందారు. కానీ ఎల్లారెడ్డి నియోజక వర్గం గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 24 వేల ఓట్ల మెజార్టీతో టిఆర్ఎస్ అభ్యర్థి పై గెలుపొందడం జరిగింది. ఈ లోక్ సభ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ కంటే బిజెపి అభ్యర్థికి దాదాపు 15,812 ఓట్లు పోలవడం ఆశ్చర్యానికి గురిచేసింది. గత మూడు నెలలలోనే ప్రజల ఆలోచన విధానం మారడంపై పార్టీ శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఈ లోక్ సభ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రెడ్డి గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందంలో మునిగి తేలారు. ఈ కార్యక్రమంలో రాజులు, సంఘని బాబా వివిధ నాయకులు పాల్గొన్నారు.

బిజెపి నాయకుల సంబరాలు

- రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్



మనోహరాబాద్, జూన్ 04 (ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మాధవనేని రఘు నందన్ రావు భారీ మెజారిటీతో గెలవడం ఎంతో సంతోషం గా ఉందని రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్రంలో 8 బీజేపీ సీట్లు గెలుపొంది కేంద్రంలో మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీని నిలుపుకోవడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. మెదక్ జిల్లా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నాయకుడు రఘునందన్ రావు విజయం సాధించారు. గెలుపొందిన సంతోషంలో టపాకాయలు కాల్చి స్వీట్లు ఒకరికి ఒకరు నాయకులు కార్యకర్తలకు తినిపించుకోని సంతోషం వ్యక్తం చేశారు.జిల్లాలో మద్యం డబ్బులు ఏరులై పారిన జిల్లా వాసులు బిజెపి వైపు ఉండి బిజెపి నాయకున్ని రఘు నందన్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించారు. కొన్ని గ్రామాల్లో కొందరు నాయకులు ఓటర్లను మభ్యపెట్టి మద్యం డబ్బులు విచ్చలవిడిగా పంపిణీ చేసిన. ప్రజలు మాత్రం న్యాయంతో మెదక్ జిల్లా ఎంపీ గా రఘునందన్ రావు ను గెలిపించడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు కార్యకర్తలు బిజెపి పై విశ్వాసం ఉన్న ఇతర పార్టీ శ్రేణులు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించారని నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేంద్ర చారి, కూచారం మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, (బుల్లెట్ రాజు) నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తెలంగాణలో పూర్వ వైభవము సంతరించుకుంటుంది

మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీ తెలంగాణలో పూర్వ వైభవము సంతరించుకుంటుందినీ ధీమా వ్యక్తంచేశారు మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్.మంగళవారం సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో టీడీపీ పార్టీ ఘన విజయం సాధించిచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు . టీడీపీ పార్టీ కూటమి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో విజయ దుందుమ మోగించందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో జగన్ ను చిత్తు చిత్తు గా ఓడించారు అన్నారు. త్వరలోనే టీడీపీ తెలంగాణలో పూర్వ వైభవము సంతరించుకుంటుంది అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ బలం చూపిస్తామన్నారు. వైఎస్ఆర్ టీపి పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారు అన్నారు.

మెదక్‌లో రఘునందన్ రావు గెలుపు నవశకానికి నాంది

బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : మెదక్‌లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రఘునందన్ రావు గెలుపు నవశకానికి నాంది అని బిజెపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు అన్నారు.మంగళవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిం చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ప్రజల తీర్పు ను చూస్తే స్పష్టం అవుతుందన్నారు.మాజీ సీఎం కేసీఆర్ మాజీ మం త్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో బిజెపికి మె జార్టీ రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.బిజెపికి మద్దతుగా ఓ టు వేసిన ప్రతి ఒక్కరికి మార్కండేయులు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చేర్యాల ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించడంతో చేర్యాల పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకాయలు పేల్చి, మిఠాయి తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు చామల కిరణ్ కుమార్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

రఘునందన్ రావు గెలుపు

- సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు

మార్కూక్ జూన్ 04(ప్రజాజ్యోతి) మర్కుక్ మండల కేంద్రంలో మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలిచిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి సమక్షంలో బాణాసంచలు పేలుస్తూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం గత రెండు నెలలుగా మండుటెండలను లెక్కచేయకుండా క్షేత్ర స్థాయిలో నిర్విరామంగా పనిచేసిన మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జగదేవపూర్‌లో బిజెపి సంబరాలు

జగదేవపూర్, జూన్ 04(ప్రజాజ్యోతి): మెదక్ ఎంపీ అభ్యర్థిగా బిజెపి అభ్యర్థి రఘునందరావు భారీ మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం బిజెపి నాయకులు జగదేవపూర్ లో సంబరాలు నిర్వహించుకున్నారు. స్థానిక గాంధీ, అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అలాగే స్వీట్లు పంచుకున్నారు. బిజెపి మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు గెలుపొందడం పట్ల మెదక్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తిగుల్, మునిగడప, చాట్లపల్లి తదితర గ్రామాల్లో బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణమూర్తి, మల్లేశం, శ్రీధర్, రాజు, సుధాకర్, గణేష్, బాలరాజ్ పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పుట్టినరోజు జన్మదిన శుభాకాంక్షలు

జూన్ 4 (ప్రజా జ్యోతి) మోమిన్పేట్ మండల్ పరిధిలోబడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నిరంతరం ప్రజల క్షేమం కోసం కృషి చేస్తున్న పేదల పెన్నిధి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. కు జన హృదయ నేతకు జన్మదిన వేడుకలునిర్వహించినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు నరత్తం రెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరినప్పుడు మిఠాయిలు తినిపించుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల విట్టల్ మహేందర్ రెడ్డివర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ సుభాష్ గౌడ్ సురేందర్ గిరి సింగ్ మానేయ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు కార్యకర్తలు

కొడంగల్ జూన్ 4 ప్రజా జ్యోతి న్యూస్ : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ ఉమ్మడి మహబూబ్నగర్ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపొందడం మరియు ముచ్చటగా మూడోసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండడంతో ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గంలో బిజెపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు కోడంగల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేష్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు సంబరాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పున్నం చంద్ లహోటి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు . అంతకుముందు బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని తమ ఆనందాన్ని విక్టరీ సింబల్ తో పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కొడంగల్ మండల అధ్యక్షుడు కొటి బందప్ప, అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి, అన్నారం శేఖర్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్ రెడ్డి అఖండ విజయంతో విజయోత్సవ సంబరాలు

పరిగి, జూన్ 04 : (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అఖండ విజయం సాధించడంతో పరిగి పట్టణములో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి 167778 ఓట్ల భారీ మెజారిటీ తో గెలువడంతో కార్యకర్తలలో నూతనోత్సవం వచ్చిందని పరిగి బీజేపీ సీనియర్ నాయకులు పెంటయ్య గుప్తా అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పరిగి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అరుణమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన కోడంగల్ బిజెపి నాయకులు

కొడంగల్ జూన్ 6 ప్రజా జ్యోతి న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపొందడంతో కొడంగల్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుత భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పున్నం చంద్ లహోటి కార్యకర్తలతో కలిసి డీకే అరుణమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. అరుణ్ అమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్, లక్ష్మయ్య గౌడ్ , అన్నారం మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి , శేఖర్, శివకుమార్ గౌడ్ , శ్రీకాంత్ తదితరులు అరుణమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయంతో ధారూర్‌లో ఘనంగా సంబరాలు.

ధారూర్ జూన్ 04 (ప్రజా జ్యోతి): చేవెళ్లే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మండలంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బిజెపి సీనియర్ నాయకులు దర్జీ రాజు,గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్,గ్రామ ఇన్చార్జ్ మణికంఠ రెడ్డి,పార్టీ యువ నాయకులుత నేం, నవీన్, కుమ్మరి,రవి కుమార్,ఆంజనేయ స్వామిటెంపుల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి బాణసంచాలు కాలుస్తూ,బిజెపి నినాదాలు చేసుకుంటూ, స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, ఈకార్యక్రమంలో నాగరాజు, నరేష్, హరి, వీరేశం, నవీన్ ,వెంకటేశం, అంజి, వీరేశం, చంద్రశేఖర్, ప్రశాంత్, శివకుమార్, మురళి, నరేష్, వెంకట్, చారి, మదు, నవీన్, వెంకటేశం, రమేష్, నర్సింలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం



కోడంగల్ జూన్ 6 ప్రజా జ్యోతి న్యూస్ : మంగళవారం కొడంగల్ లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది ఉదయం నుండి ఎండ ఉక్కపోత మరియు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ టెన్షన్ తో ఉన్న సాయంకాలం చిరుజల్లులతో మొదలై ఉరుములు మెరుపులు పిడుగులతో భారీ వర్షం కురిసింది.భారీ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు చల్లదనాన్ని ఆస్వాదించారు భారీ వర్షంతో ఏదైనా నష్టం జరిగిందనేది తెలియ రాలేదు.

గెలుపోటములు సహజం

- గెలిచినా... ఓడినా .ప్రజల మధ్యే ఉంటా
- కన్న తల్లి ఎంత ఇష్టమో నియోజకవర్గ ప్రజలంటే అంతే ఇష్టం
- మచ్చలేని వ్యక్తిత్వంతో సేవలందించా..
- పార్టీ శ్రేణులందరికీ, ఓటర్లకు కృతజ్ఞతలు
- తొమిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చేశాం
- రఘురాంరెడ్డికి అభినందనలు
- బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి జూన్ 4 ప్రజా జ్యోతి: తాను గెలిచినా...ఓడినా నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యలోనే ఉంటానని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తనకు కన్న తల్లి ఎంత ఇష్టమో ..నా నియోజకవర్గ ప్రజలు కూడా అంతే ఇష్టమని చెప్పారు. గెలిస్తే పొంగిపోయేది లేదు ..ఓడితే కుంగేది లేదని అన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రశ్నించే గొంతుకగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం.. సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని వెల్లడించారు. ప్రజల కనీస సదుపాయాల కోసం కొట్లాడతాని చెప్పారు. ఎంపీగా ప్రజా సేవే లక్ష్యంగా ఎలాంటి అవినీతి కి ఆస్కారం లేకుండా మచ్చ లేని వ్యక్తిత్వంతో ప్రజలకు సేవలు అందించానని గుర్తు చేశారు. నాకు అన్ని విధాలా అండగా ఉండి, ముందుకు నడిపించిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు , తనకు ఓటేసిన ఓటర్లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నామ పేర్కొన్నారు.తన బలం.. బలగం ధైర్యం..ప్రజలేనని, అదే లక్ష్యంతో ఇకముందు కూడా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిస్కారం.. సంక్షేమం కోసం శ్రమిస్తానాన్ని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా ప్రజలతోనే తన జీవితం అన్నారు . ఇక్కడే పుట్టాను ..ఇక్కడే పెరిగాను ..ఇక్కడే నా ప్రజల మధ్యనే ఉంటాను. .ఎల్లవేళల ప్రజల కోసం నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి.. ఏ సమస్య వచ్చినా తనను వ్యక్తిగతంగా కలిసి చెప్పు కోవచ్చని నామ తెలిపారు .తన జీవితం ప్రజాసేవకే అంకిత మని ప్రజా సేవ లోనే ఉంటానని నామ మరోమారు స్పష్టం చేశారు .తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని, గడప గడపకు సంక్షేమ పథకాలు చేర్చామని,ప్రతి వ్యక్తి ఏదో రూపంలో లబ్ది పొందేలా ప్రజారంజక పాలన అందించ గలిగామని అన్నారు..గెలిచిన రఘురాంరెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు తెలిపారు.

పిడుగు పడి యువకుడు మృతి

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని బురుగుపల్లి గ్రామ సమీపం లోని చందా నాయక్ తాం డ పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళ వారం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం బురుగుపల్లి చంద్రా నాయక్ తండాకు చెందిన ముడావత్ జైపాల్(25) తండ్రీ మూడవత్ శంకర్ బురుగుపల్లి సమీపంలో మేకలు కాస్తున్న క్రమంలో మధ్యాహ్నం వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒకేసారిగా చల్లబడటంతో అకాల వర్షాల కారణంగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పిడుగు పడి జైపాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. పిడుగుపాటుకు మూడు మేకలు కూడా మృతి చెందాయి. మృతుడు యువకుడు కావడంతో బూరుగుపల్లి చందా నాయక్ తండాలో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నవి....

వైభవంగా రేణుక మాతా అభిషేకం

కొల్చారం ప్రజాజ్యోతి : అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ మౌనిక కృష్ణ గౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు.మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 23 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మౌనిక కృష్ణ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలోరామాగౌడ్, పాప గౌడ్, కిరణ్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, ,సుధాకర్ గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భాజపా శ్రేణుల సంబరాలు

పాపన్నపేట,జూన్ 04(ప్రజాజ్యోతి): మెదక్ భాజపా ఎంపీగా రఘునందన్ రావు విజయం సాధించడం పట్ల మంగళవారం పాపన్నపేట పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చారు.పార్టీ విజయనికి కృషి చేసిన ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు.మండలం కేంద్రం పాపన్నపేట,నార్సింగ్ గ్రామంతో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్,భారాస,పార్టీ కంటే భాజపా ఎక్కువ ఓట్లు సాధించింది.పిలుపు వచ్చిన వెంటనే పార్టీ కార్యక్రమలలో యువత చురుగ్గా పాల్గొన్నారు.పెద్ద మండలం దృష్ట్యా పాపన్నపేటకి మాధవనేని రఘునందన్ రావు ప్రచారానికి అత్యధిక సార్లు వచ్చారు.

జాహిరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఘన విజయం

నారాయణ్ ఖేడ్ జూన్ 04(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ మంగళవారం 4 తేదీన వెలువడ్డ పార్లమెంట్ ఫలితల్లో జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ శెట్కార్ 45,962 ఓట్ల మెజారటితో ఘనవిజయం గెలుపొందారు. అక్కడ బీజేపీ నుండి ఎంపీ అభ్యర్థిగా బీబీ పాటిల్, బి.ఆర్ .ఎస్ నుండి గాలి అనిల్ కుమార్ 2,3 స్థానాల్లో నిలిచారు. వీరి పై సురేష్ శెట్కార్ విజయం సాధించారు. కాంగ్రెస్ శ్రేణులు బా ణా సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సురేష్ శె ట్కార్ గారికి కడ్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదవ్ రె డ్డి, విట్టల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

సంబరాలు జరుపుకున్న బిజెపి కార్యకర్తలు

బషీరాబాద్ జూన్ 4 ప్రజా జ్యోతి: చేవెళ్లే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, యువకులు, కలిసి బర్కల మీద సేవాలాల్ టెంపుల్ నుంచి భారీగా బాణసంచాలు కాలుస్తూ, బిజెపి నినాదాలు చేసుకుంటూ, శ్రీ మహాదేవ లింగేశ్వర టెంపుల్ కు చేరుకొని పూజా కార్యక్రమం చేసుకొని స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, ఈ కార్యక్రమంలో శ్యాంకుర్ మల్లికార్జున్, కయ్యం వెంకట రెడ్డి, బాకారపు మాధవరెడ్డి, న్యాదిరిగా శ్రీనివాస్, తలారి నవీన్, బిజ్జూరం శ్రీనివాస్, బోయిని మునియప్ప, బోయిని శ్రీనివాస్, పట్లోళ్ల చింటూ, అశోక్, వెంకటయ్య,యువకులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన బిజెపి సంబరాలు

ఎంపీపీ బాలేశ్వర గుప్త ఆధ్వర్యంలో సంబరాలు
స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుతున్న బిజెపి శ్రేణులు

యాలాల్ జూన్ 4 ప్రజా జ్యోతి

చేవెళ్ల బిజెపి నియోజకవర్గ గడ్డపై బీజేపీ జెండా ఎగరడంతో యాలాల మండల పరిధిలో బిజెపి శ్రేణులు ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ప్రజల విజయమని ఈ సందర్భంగా ఎంపీపీ అన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు మూడవసారి సాధించడం

బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో చేవెళ్ల నియోజకవర్గం కొండా విశ్వేశ్వర్ రెడ్డి సారధ్యంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు దోసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యాదప్ప జిల్లా మోర్చ ఓ బి సి ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఉపాధ్యక్షుడు గంజిపల్లి అరుణ్ కుమార్ సుధాకర్ గుప్తా పాపయ్య డైరెక్టర్ శ్రీహరి తతలు పాల్గొన్నారు.

నవాబుపేట్ మండల కేంద్రంలో భాజపా సంబరాలు

నవాబు పేట్ జూన్ 4 (ప్రజా జ్యోతి): దేశ ప్రధాన మంత్రిగా మరోసారి నరేంద్ర మోడీ కాబోతున్నారని మంగళవారం నవాబుపేట్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ఎదుట భాజపా వికారాబాద్ జిల్లా

కార్యదర్శి సారా జగన్ మండల ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం గంటలకు సంబరాలు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డమీద భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండే విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉండే ప్రతి కార్యకర్త కష్టపడడం వల్లనే ఈరోజు ఈ సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం భారీ ఎత్తున బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ,రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభు, యువమోర్చ శ్రీహరిగౌడ్, లక్ష్మణ్ వేణుగోపాల్, వడ్డే హనుమంతు,లక్ష్మణ్ మహేందర్ రెడ్డి,శ్రీకాంతు, నర్సింలు గార్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో సంబరాలు

చేవెళ్ల, జూన్ 4(ప్రజాజ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయాన్ని బీజేపీ మండల అధ్యక్షులు

ఎల్.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మోమిన్ పేట్ మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ తరుపున సంబరాలు చేసి మిఠాయిలు పంచుకొని టపాకాయలు కాల్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలోమండల్ బిజెపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

ఏపీలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం

కట్ట వెంకటేష్ గౌడ్

శేరిలింగంపల్లి, జూన్04 (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా కేక్ కట్ చేసి బాణసంచాల్ కాల్చి,తిరిగి నాలుగో సారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న

నారా చంద్రబాబునాయుడు కి, హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి కట్ట వెంకటేష్ గౌడ్ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ సుభాషిని,లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు ఏరువ సాంబశివ గౌడ్,చిట్టిబాబు, మధుమోహన్, గౌతమ్, శ్రీనివాసరావు, రామారావు, వీరస్వామి, నాగార్జున, కృష్ణ, ఫణి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆంధ్రాలో గెలిచిన టిడిపి నాయకులకు జనసేన నాయకులకు అభినందనలు తెలియజేశారు.

ఈటల' గెలుపు తో బిజెపి నాయకుల సంబరాలు

మల్కాజిగిరి ప్రజల రుణం తీర్చుకుంటాను

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :

మంగళవారంనాడు వెలువడిన లోక్ సభ ఎన్నికల ఫలితాలలో మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో 3 లక్షల 87 వేల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో ఎల్బీనగర్ ప్రజలు సంబరాలు

జరుపుకున్నారు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎల్బీనగర్ చౌరస్తా లో బీజేపీ నాయకులు టపాసులు కాల్చి, ఒకరినొకరు స్వీట్ తినిపించుకొని విజయో త్సవ సంబురాలతో తమ సంతోషాన్ని చాటుకున్నా రు. అలాగే మీర్పేట్ కార్యకర్తలతోటి ఈటెల రాజేందర్ సంతోషాన్ని పంచుకున్నారుఅనంతరం ఈటల రాజేందర్ ను కలిసి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి కార్యకర్తలు మల్లేష్ గౌడ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

దురు గాలులకు పడిపోయిన నారేగూడ గ్రామం క్రీడా ప్రాంగణం గేట్.

-స్మశానాటిక భవనంపై ఉన్న వాటర్ ట్యాంక్ నీరు లేక గాలికి కొట్టుకుపోవడం...?

-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గేటు నిర్మాణ లోపం...?

నవాబుపేట్ జూన్ 4 (ప్రజా జ్యోతి) మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో వచ్చిన వర్షానికి మండల పరిధిలోని నారేగూడా గ్రామానికి

చెందిన తెలంగాణ క్రీడా ప్రాంగణం గేటు కూలిపోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... క్రీడా ప్రాంగణం యొక్క గేటు నిర్మాణ విషయంలో కాంట్రాక్టర్ లోపం వల్లే ఈ విధంగా జరిగిందని అంటున్నారు. గేటు లో నుండి గాలి పోవడానికి అవకాశం ఉన్న గాలికి తట్టుకోలేక కూలిపోయిన ఈ గేటు పునాదులు నిర్మించే విషయంలో లోపం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పునాది వేసేటప్పుడే లోతున వేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయం తెలిపారు.

గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఉండాలని మంచి నిర్ణయముతో నిర్మిస్తే కాంట్రాక్టర్లు మాత్రం నామమాత్రంగా నిర్మించారని ఇటువంటి పరిస్థితి జరిగితే ఇలాంటి విధంగా కుప్పకూలిపోవడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గేటు నిర్మించే విషయంలో చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ విధంగా జరిగిందన్నారు. ఇదే గ్రామానికి చెందిన స్మశాన వాటిక భవనంపై ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ గాలికి కొట్టుకుపోవడం జరిగిందన్నారు.

ట్యాంక్ లో నీరు లేకపోవడం వల్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ విధంగా జరిగిందని తెలిపారు. స్మశాన భవనం ఉన్నప్పుడు ఆ భవనం పై ఉన్న ట్యాంకులో కూడా నీరు నింపారు కానీ నీరు లేకపోతే వచ్చే గాలులకు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ఇప్పుడైనా నారే గూడా గ్రామానికి చెందిన తెలంగాణ క్రీడా ప్రాంగణం యొక్క గేటును దాని యొక్క పునాది ఎక్కువ లోతున ఉండే విధంగా చర్యలు తీసుకొని పకడ్బందీగా నిర్మించాలని తెలిపారు.

పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శం

పవన్ కళ్యాణ్ ను అసెంబ్లీ గేటు దాటనీయం అన్న వైసీపీ నేతలకు తగిన గుణపాఠం చెప్పిన ప్రజలు

మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకుమార్ గుప్తా

కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శమని కూకట్ పల్లి కి చెందిన జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా అన్నారు.

గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన పవన్ కళ్యాణ్ 70 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించి విజయం పొందారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమన్న వైసీపీ నేతల అహంకారపు ధోరణికి తన విజయంతో సమాధానం చెప్పారు. అహంకారం ఎప్పటికీ పనిచేయదని గత అధికార ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. ఎవరిని తక్కువ అంచనా వేయొద్దని తన గెలుపుతో నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో అభివృద్ధి చేసి చూపించడం పవన్ కళ్యాణ్ ప్రత్యేకత అన్నారు.

తనకు విజయం అందించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో పాటుగా తన మిత్రపక్షులైన కూటమి తెలుగుదేశం, బిజెపి నేతలకు జై కుమార్ గుప్తా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు స్నేహితుల్లో కలిసి తాపాసులు కాల్చి సీట్లు పంచి పెడుతూ సంబరాలు నిర్వహించారు.

అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో గణనీయంగా ఓటింగ్ శాతాన్ని మెరుగుపరుచుకున్నాం...

కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాంతాన్ని గణనీయంగా మెరుగుపరుచుకుంది గత అసెంబ్లీ ఎన్నికల లో కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బండి రమేష్ కి 56% ఓట్లు అంటే 67 వేల ఓట్లు పోలయ్యాయి. కేవలం ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి పోటీ చేసిన సునీత మహేందర్ రెడ్డి కి 48.4% ఓట్లు పోలయ్యాయి అంటే 86000 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. సుమారు 20వేల ఓట్లు అధికంగా కాంగ్రెస్ పార్టీ తెచ్చుకుంది. గత 15 సంవత్సరాలుగా కూకట్ పల్లి లో కాంగ్రెస్ పార్టీకి అసలు లీడరే లేడు అనే పరిస్థితిలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం 15 రోజుల వ్యవధిలో బండి రమేష్ కి కూకట్ పల్లి నియోజకవర్గం సీట్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు రమేష్ తన అస్త్ర శస్త్రాలను సమకూర్చుకొని పోరాటంలోకి దిగి 67 వేల ఓట్లు సాధించారు. అయితే రమేష్ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీని అంటిపెట్టుకొని తన సేవలు కొనసాగించారు. ప్రతిరోజు బాలానగర్లోని పార్టీ కార్యాలయం రావడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం, కార్యకర్తలు ఏ కార్యక్రమానికి పిలిచినా రాను అనకుండ వెళ్లడం పరిచయాలను పెంచుకోవడం ద్వారా పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ప్రకటించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాటిని అమలు చేయడంలో రమేష్ విజయం సాధించగలిగారు. దీంతో ప్రజల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల ధోరణి ఏర్పడింది.

ఈ నేపథ్యంలో గత నెల 13 జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి పార్టీ 86వేల ఓట్లను పొందగలిగింది. దీనిపై ఇన్చార్జి బండి రమేష్ స్పందిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పుంజుకున్నది అనడానికి ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల రిజల్ట్ నిదర్శనం అన్నారు. దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చెరువుగా తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామని నియోజవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. తన అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంటు ఎన్నికల్లో 35% ఓట్లు అధికంగా పార్టీకి వచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికైన బీసీలు, యాదవ అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు

బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూన్04 (ప్రజాజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో గత నెలలో జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో గెలిచిన ఎంపి ఎమ్మెల్యే అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో గెలిచిన బీసీ అభ్యర్థులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగు ఉమ్మడి రాష్ట్రాల పార్లమెంట్ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ గెలుపు పొందిన పార్లమెంట్ అసెంబ్లీ ఎంపీ మరియు ఎమ్మెల్యే నాయకులకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా అన్ని పార్టీల్లోని గెలుపు పొందిన బీసీ నాయకులకు ప్రత్యేక అభివందనాలు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం పార్లమెంట్ లోకసభ ఎన్నికలే జరిగినవి ఈ ఎన్నికల్లో గెలిచిన తెలంగాణ బిసి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . అన్ని పార్టీలు కూడా బీసీల జనాభా దామాషా ప్రకారము సీట్లు కేటాయించలేదు. కక్షగట్టి అగ్రవర్ణాల పార్టీలు పార్టీల అధ్యక్షులు బీసీలకు ఎక్కడ న్యాయం చేయడం లేదు. బీసీ నాయకుల్లారా కళ్ళు తెరవండి. బీసీల జనాభా సుమారుగా 56% ఉన్నను సరియైన విధంగా మనకు పార్టీలు టికెట్లు, కేటాయించడం లేదు. బీసీలరా ఏకంకండి మన ఐకమత్యంతో రాజ్యాంగం ప్రకారం న్యాయబద్ధంగా పోరాటం చేసి ఉద్యమం చేసి అధికారమే హస్తగతం చేసుకునే దిశలో పయనిద్దాం అని పిలుపుఇస్తున్నాను. అధికారమే మన లక్ష్యం. బీసీలను అల్లంత దూరం పెట్టిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించారు. బిజెపి మరియు కాంగ్రెస్ బీసీలకు సరైన న్యాయం కల్పించలేదు. తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుల్లారా కార్యకర్తలారా ముందుకు రండి మనం అధికారం సాధించుకుందాం ఆ దిశలో పోరాటాలు ఉద్యమాలు చేద్దాం. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని కూడా అంతంత మాత్రమే ప్రజలు అభిమానించలేదు. కాంగ్రెస్ కూటమికి మెజార్టీ కూడా ఇవ్వలేదు. ఎన్డీఏ గవర్నమెంట్ వచ్చిన అంత బలమైన ప్రజాపనులు చేయకపోవచ్చు.యాదవ ముఖ్య నాయకుడు ఉత్తరప్రదేశ్లో అఖండ మెజార్టీ సాధించినందుకు అఖిలేష్ యాదవ్ కి అభివందనాలు. బీహార్ లోను నార్త్ సైడ్ లోనూ బీసీల ప్రాబల్యం కొంత ఉన్న అధికారం దగ్గరికి రాలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే ఎంపీ రామచంద్ర యాదవ్ తో పాటు రాబోయే రోజుల్లో బీసీలలో రాజకీయ చైతన్యం తెచ్చి బీసీలందరూ రాజ్యాధికారం దిశగా పయనించి ముఖ్యమంత్రి పదవి అధిరోహించాలని అన్నారు. బీసీలందరూ ఐక్యమై బీసీల ఓటు బ్యాంకు ను ఉపయోగించుకొని బీసీల నాయకులను అత్యధికంగా గెలిపించుకొని బీసీల అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ స్థాయిలో వార్డ్ మెంబర్ నుంచి సర్పంచు, ఎంపీటీసీ, జడ్పిటిసి, జిల్లా పరిషత్తు మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్, గ్రేటర్ హైదరాబాద్ గ్రేటర్ మేయర్ గా అన్ని స్థానాల్లో బీసీలు పోటీ చేసి రాజకీయంగా ఎదగాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు పెద్ద ఎత్తున పోటీ చేసి గెల్పొందాలని, వారిని గెలిపించే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విశ్లేషణలో భేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు మధు యాదవ్, బీసీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డీకే అరుణ గెలుపు పట్ల బీజేపీ శ్రేణులు సంబరాలు

కేశంపేట: మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీగా బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపు పట్ల మండల పార్టీ అధ్యక్షుడు రోళ్ల రఘురాములు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం ఫలితాలు రావడంతో దేశంలో బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోనికి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటే శ్రీనివాసులు, శివాజీ, ఉదయ్ కుమార్ గౌడ్, అంజయ్య, యుగంధర్, నర్సింలు, విట్టల్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి విజయం

ఈటల రాజేందర్ గెలుపుకై కృషిచేసిన ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు
వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :

మంగళవారం వెలువడిన లోక్ సభ ఎన్నిక ఫలితాల్లో మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ లో మొట్టమొదటిసారి భారతీయ జనతా పార్టీ గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈటల రాజేందర్

తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన మల్కాజ్గిరి మూడో లోక్ సభ ఎన్నికల్లో 3,87,375 పైచిలుకు మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈటల రాజేందర్ గెలుపులో భాగమైన ప్రతి ఒక్క పైస్థాయి నాయకులకు, మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు, అభిమానులకు, బీజేపీ కుటుంబసభ్యులకు, కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి విజయాలు మరిన్ని అందుకునేందుకు మరింత కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సారథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుచుకుందామన్ని అన్నారు.

'ఈటల' గెలుపు తో బిజెపి నాయకుల సంబరాలు

మల్కాజిగిరి గడ్డ.. బీజేపీ అడ్డా : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మౌలాలి, జూన్ 4, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి గడ్డ..బీజేపీ అడ్డా... అని

వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం వెలువడిన లోక్ సభ ఎన్నికల ఫలితాలలో మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో వినాయక్ నగర్ డివిజన్ లోని వినాయక్ నగర్ చౌరస్తా లో బీజేపీ నాయకులు టపాసులు కాల్చి, ఒకరినొకరు స్వీట్ తినిపించుకొని విజయో త్సవ సంబురాలతో తమ సంతోషాన్ని చాటుకున్నా రు. అనంతరం ఈటల రాజేందర్ ను కలిసి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ,బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ ను 3 లక్షల 91 వేల 655 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్, చేవెళ్ల, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజమాబాద్, మహబూబ్ నగర్ తదితర 8 స్థానాలలో గెలిచిన బీజేపీ అభ్యర్థులకు ,గెలిపించిన ఓటర్లకు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కృతజ్ఞతాభి నందనలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మంగేష్ , నవీన్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారీ, నరేందర్, శివ, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో కని విని ఎరుగని రీతిలో టిడిపి పార్టీ ఘనవిజయం

రౌడీ రాజ్యం పోయి మంచికి రోజులు వచ్చాయని సంబరాలు జరుపుకుంటున్న ప్రజలు...
షాపూర్ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరిపిన కార్యకర్తలు...

కూకట్ పల్లి, జూన్ 04 (ప్రజా జ్యోతి) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సర్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు అఖండ విజయం సాధించడం పట్ల ఎక్కడికక్కడ

నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఆయా పార్టీల నాయకులు స్వీట్లు పంచి, బాణసంచాకాల్చి విజయాన్ని ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించి సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ప్రధానంగా సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి పార్టీలతో కలిసి జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ఈ క్రమంలో ఘన విజయం సాధించిన నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి స్థానిక ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకట్రావు, బి నరేందర్, శ్రీనివాసరావు, కేశవరావు, నరేందర్, పి శ్రీనివాస్, నాగిరెడ్డి, కనకరాజు, రమేష్, రాజ, వర్ధన్ రెడ్డి, శేఖర్, కే శ్రీనివాస్, బాలాజీ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ పేపర్ల మూల్యాంకనం

- మొదటి విడుతలో రెండు మూల్యాంకన కేంద్రాలు
- ఉదయం 10లోపు అధ్యపకుల హాజరు
- కరీంనగర్ డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి

జమ్మికుంట, జూన్4(ప్రజా జ్యోతి): తెలంగాణలో ఇటీవల ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు కరీంనగర్ డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జూన్5 నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇంటర్ పరీక్షలకు సంబంధించిన వాల్యూవేషన్ మొదటి విడతగా కరీంనగర్ లో రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు జవాబు పత్రాల మూల్యాంకనం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం ఇండస్ట్రియల్ ఏరియా పద్మనగర్ లో ఉంటుందని, గణితం, పౌరశాస్త్రం, భౌతికశాస్త్రం, అర్థశాస్త్రం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల డాక్టర్స్ కాలనీ లో ఏర్పాటు చేశామని తెలిపారు.. ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా పేపర్ వాల్యుయేషన్ నియామక ఉత్తర్వులు పొందిన వారందరినీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ వారిని మూల్యాంకన కేంద్రానికి ఉదయం 10 గంటల లోపు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.. ఈ జవాబు పత్రాల మూల్యాంకనంలో ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే, ఆదర్శ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ, మైనార్టీ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు హాజరుకావాలని తెలిపారు..

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ గడ్డం వంశీ గెలుపొందిన

సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్ల పంపిణీ కార్యక్రమం

ప్రజాజ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04 పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు పెద్దపెల్లి జిల్లాలోని స్థానిక బస్టాండ్ సమీపంలో పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వర్ బాయ్,పెద్దపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్,గుర్రాల రాజు బొడ్డుపల్లి అశోక్, డి వి ఎస్ మూర్తి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నలువాల రంజిత్, ధర్గుల సతీష్,అంతడుపుల ఓదెలు, రొడ్డ రామ్మూర్తి, పోతుల ప్రవీణ్, రొడ్డ దేవేందర్,రెడ్డిమల్ల రమేష్, పొగాకుల సదయ్య, బొంకూరి మల్లేష్, బొంకూరి సాగర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ఎస్సై శ్రావణ్ కుమార్

సుల్తానాబాద్ జూన్ 4 (ప్రజా జ్యోతి). రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు ఇటీవలే సుల్తానాబాద్ పట్టణంలో లారీ బీభత్సంతో ఒకరు మృతి చెందగా మరొకరు హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా మంగళవారం ప్రమాదాలు జరిగే స్పాట్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు వాహనాలు వేగం నియంత్రణకు దుబ్బపల్లె నుండి చిన్నకల్వల వరకు ప్రమాదాలు జరిగే స్పాట్ ను గుర్తించి బార్కెట్స్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించే విధంగా చర్యలు చేపడతామని స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, రేడియం స్టిక్కర్లతో బోర్డులు, బ్లింకింగ్ లైట్స్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తామని రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున నియంత్రణకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటామని అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులకు రోడ్ సేఫ్టీ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందని ఇలాంటి ప్రమాదం జరిగిన వెంటనే గ్రూప్ తెలియజేస్తే తక్షణమే ప్రమాదం జరిగిన సంఘటనకు పోలీస్ సిబ్బంది చేరుకుంటారని అలాగే రోడ్డుకు ఇరువైపునున్న సీసీ కెమెరాలు పునరుద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.

గుండా తిరుపతయ్య మృతి వైశ్య సమాజానికి తీరని లోటు

- కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్

జమ్మికుంట,జూన్ 4 (ప్రజా జ్యోతి) : జమ్మికుంట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా తిరుపతయ్య ఆకస్మిక మృతి ఆ కుటుంబానికి ఆర్యవైశ్య సమాజానికి తీరని లోటు అని కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. సోమవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన గుండా తిరుపతయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన పింగళి రమేష్ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నివాళులు అర్పించారు.. పింగళి రమేష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి ఉన్నత విలువలు గల మనిషిగా అందరితోనూ అందరివాడుగా ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాను అంటూ వచ్చి అడగకముందే తనకు తోచిన సహాయం చేస్తూ మంచి మనిషిగా పేరు తెచ్చుకున్న తిరుపతయ్య ప్రస్థానం ఈ విధంగా ముగిసిపోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. చిన్న పెద్ద కులం మతం అన్న తేడాలు లేకుండా అందరితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని పేరుతో పిలుస్తూ పార్టీలకు అతీతంగా ఆయన తన సేవలను అందించారు. సుమారు 76 సంవత్సరాల వయసులో కూడా ఇప్పటికీ శుభ కార్యమైన, ఆశుభ కార్యమైన తనకు తెలిసిందంటే చాలు అక్కడకు వెళ్లి ఆ కుటుంబానికి అండగా నిలబడి ఆ ఇంటికి పెద్దదిక్కుల వారి సమస్యకు పరిష్కారం చెప్పి తన వంతు సహాయ సహకారాలు అందించి పట్టణంలో అందరి వాడుగా పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి గుండా తిరుపతయ్య అని రమేష్ కొనియాడారు..

గడ్డివానిపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, జూన్4(ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో యాదవ కులస్తులు అందరూ కలిసి ఏకగ్రీవంగా గడ్డి శ్రీనివాస్ యాదవ్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ యాదవ కులస్తులు అందరూ తనపై నమ్మకంతో అధ్యక్షుడు గా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.. యాదవ కుల సంఘ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని దీనితో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు..

కేసీఆర్ రికార్డులని బ్రేక్ చేసిన బండి సంజయ్

- భారీ మెజార్టీతో కరీంనగర్ ఎంపీగా బండి గెలుపు
- ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో మొదటి స్థానంలో బీజేపీ
- కొనసాగిన నరేంద్ర మోడీ హవా
- పనిచేసిన అయోధ్య రామమందిరం అక్షింతలు
- 2లక్షల 25వేల 209ఓట్లతో బండి గెలుపు
- బండి సంజయ్‌కు సర్టిఫికెట్ అందజేసిన జిల్లా కలెక్టర్
- సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు

జమ్మికుంట,జూన్4(ప్రజా జ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ ఆల్ టైం రికార్డ్ మెజారిటీ విజయం సాధించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేరిట ఉన్న అత్యధిక రికార్డును బ్రేక్ చేశారు. 2006 ఉపఎన్నికలో 2 లక్షల 1 వేయి 582 ఓట్ల ఆధిక్యంతో కేసీఆర్ విజయం సాధించారు. 2014లో వినోద్ కు 2 లక్షల 5 వేల 7 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల 209 ఓట్ల మెజారిటీతో బండి సంజయ్ రికార్డు కొల్లగొట్టారు.మంగళవారం లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన మొదటి రౌండ్ నుంచి బీజేపీ స్పష్టమైన మెజార్టీ కనబరుస్తూ వచ్చింది.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్3లక్షల59వేల907 రెండవ స్థానంలో, బీఆర్ఎస్ అభ్యర్థి బి. వినోద్ కుమార్ 2 లక్షల82వేల163 ఓట్లతో మూడవ స్థానంలో వెనకంజలో ఉన్నారు. దీనితో బండి సంజయ్ రెండోసారి కరీంనగర్ పార్లమెంట్ భారీ మెజార్టీతో విజయం సాధించి ఎంపీ గా గెలిచారు....రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ హవా వీస్తుంటే కరీంనగర్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీ సేగ్మెంట్ల లో ఏ ఒక్క బిజెపి ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ కరీంనగర్ లో కమలం వికసించింది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కోసం అహర్నిశలు పనిచేసినప్పటికీ, వారితో పాటు కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లాంటి యోధన యోధులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు కోసం పనిచేసినప్పటికీ ఏడు నియోజకవర్గాల్లో బిజెపి ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ కార్యకర్తలనే నమ్ముకొని బిజెపి కేంద్రంలో ప్రవేశపెట్టిన పథకాలని ప్రజల్లోకి కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లి వివరించడంతో బండి సంజయ్ గెలుపు సులభతరం అయింది... అందరి అంచనాలు తలకిందులు చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు వెలుపడ్డాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఓట్లు రాగా ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి గెలిచింది విధితమే. అయితే అదే ఊపు అనతి కాలంలోనే కోల్పోవడం, పార్లమెంటు ఎన్నికల్లో మూడవ స్థానానికి పడిపోవడం పలువురిని ఆలోచింపజేస్తుంది. నియోజకవర్గంలో పోలైన ఓట్లు 1,84,170 కాగా ఇందులో కాంగ్రెస్ 50,306, బీజేపీకి 73,280, బిఆర్ఎస్ కు 47,379 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మెజార్టీ ఓట్లు పడగా ఆ ఎన్నికలు జరిగిన నాలుగు నెలలకే ఆ ఓటు బ్యాంకు కాస్త కరిగిపోవడానికి కారణమేమిటో ఎవరికి అంతు చిక్కడం లేదు. గత ఎన్నికల్లో రెండో స్థానానికి పరిమితమైన బిజెపి.. పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి స్థానానికి చేరుకోవడం మూడవ స్థానంలో ఉన్న కాంగ్రెస్ రెండవ స్థానానికి చేరుకోవడం, మొదటి స్థానంలో ఉన్న బిఆర్ఎస్ మూడో స్థానానికి చేరుకోవడం పలువురుని విస్మయానికి గురిచేస్తుంది. దీనంతటికీ కారణం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీకి పెద్దదిక్కు అయిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారణమంటూ పలువురు బాహటంగా విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ ఓట్లు రాగా పార్లమెంట్ ఎన్నికల్లో 4 నెలలకే మెజార్టీ ఓట్లు తగ్గడానికి కారణం ఇక్కడి నాయకుల, కార్యకర్తల తీరేనని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో పుంజుకొని ఓటు బ్యాంకును పెంచుకోవడం శుభపరిణామం అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

- బండి సంజయ్‌కు సర్టిఫికెట్ అందజేత : మంగళవారం నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ లో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు పై 2లక్షల20వేల631ఓట్ల భారీ మెజార్టీతో కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ విజయం సాధించారు.. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ను బండి సంజయ్ కు అందజేశారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో తన మార్క్ చూపిన వొడితల ప్రణవ్

- కార్యకర్తల సమన్వయంతో 50306 ఓట్లు
- భవిష్యత్తులో ప్రజలతో మరింత మమేకం
- తమపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు
- నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్

జమ్మికుంట, జూన్4(ప్రజా జ్యోతి): కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తనదైన మార్కుతో 50 వేల 306ఓట్లు సాధించారు.. మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి,ఆలస్యంగా టికెట్ ఇచ్చినప్పటికీ తనదైన శైలిలో నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రచారం చేసి బడా లీడర్ల సహాయం లేకుండా కేవలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను మమేకం చేసుకొని 53వేల ఓట్ల పైగా సాధించి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి,మాజీ మంత్రి ఈటల రాజేందర్ కి గట్టి పోటీని ఇచ్చానని తెలిపారు...అయినప్పటికీ వొడితల ప్రణవ్ క్రేజీ ఏం లేదని కేవలం కాంగ్రెస్ హవా తోనే ఈ మాత్రం ఓట్లు వచ్చాయని కొంతమంది నాయకులు ఎద్దేవా చేశారని కానీ ఇప్పుడు వచ్చిన ఫలితాలు తను నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతూ సమిష్టి కృషితో పట్టు సాధించి 15 రోజుల సమయంలో ఎన్నికల ప్రచారంలో ప్రభంజనం సృష్టించామని అన్నారు..పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు కి 50 వేల306 ఓట్ల తో హుజురాబాద్ నియోజకవర్గం లో మరోసారి కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించిందని అన్నారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని హుజురాబాద్ నియోజకవర్గంలో మరింత పటిష్టంగా ఉండేలా కృషి చేస్తానని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వము అందజేస్తున్న పథకాలన్నింటినీ ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అంటే పేదలు కలలు కన్నా పార్టీ అని నమ్మకం కుదిరేలా పనిచేస్తానని ఆయన తెలిపారు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పట్టు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పై, తన పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు..

జమ్మికుంట ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు హఠాత్ మరణం

- గుండా తిరుపతయ్యకు ఘన నివాళి
- అంతిమయాత్రలో పాడే మోయడానికి పోటిబడ్డ ఆత్మీయులెందరో

జమ్మికుంట,జూన్4(ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గుండా తిరుపతయ్య సోమవారం సాయంత్రం గుండె పోటుతో హఠాత్ మరణం చెందగా మంగళవారం ఆయన పార్థేవ దేహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి, తన అంతిమయాత్రలో పాల్గొని ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ పాడమోసి కన్నీటి వీడ్కోలు పలికారు..ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ గుండా తిరుపతయ్య నాలుగు దశబ్ద కాలంలో కులాలకు, మత మతాలకు సబ్బండ వర్గాలతో సోదర భావంతో, ప్రేమగా పలకరిస్తూ హఠాత్ మరణం చెందిన ఆర్యవైశ్య సమాజానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు తీరనిలోటని అన్నారు.తన దయనంతనే జీవితంలో తనకోసం కాకుండా ఆర్యవైశ్య కులంలో ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ వెళ్ళు వల్ల ఆపద అవసరం తీరేదాకా వెన్నంటు ఉండే గొప్ప మానవత వాది అని అభివర్ణిస్తూ ఆయన్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.ఆయన మరణ వార్తను తెలుసుకొని సకలజనులు తండోప తండాలుగా వారి ఇంటికి చేరుకొని అంతిమ యాత్రలో పాల్గొని ఆయన పాడే పోయడానికి ఆత్మీయులుసుమారు రెండు కిలో మీటర్లు పోటీ పడ్డారు..అంతిమ యాత్రలో జమ్మికుంట మాజీ చైర్మెన్ శీలం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు భారీ సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు..

మహబూబాబాద్ గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా...

నా విజయానికి కారణం కాంగ్రెస్ కార్యకర్తల కష్టం
కాంగ్రెస్ నాయకుల సమిష్టి కృషి వల్ల నాకు భారీ మెజారిటీ వచ్చింది
ఎంపీ పోరిక బలరాం నాయక్

భద్రాచలం, జూన్ 04, ప్రజా జ్యోతి

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. గెలుపు ఏకపక్షం అని తెలిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ కౌంటింగ్ ఏజెంట్ తో కలిసి బయటికి వచ్చి విజయ్ చిహ్నం చూపిస్తూ, తన విజయానికి కారణం కాంగ్రెస్ కార్యకర్తలకు కష్టం అని,

కాంగ్రెస్ పార్టీ నాయకుల సమిష్టి కృషితోనే ఈరోజు ఈ భారీ మెజార్టీ సాధ్యమైందని అని ఆయన అన్నారు. గెలుపు సంబరాలలో ఎంపీ బలరాం నాయక్తో పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, మహమ్మద్ జిందా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము ,కిసాన్ సెల్ నాయకులు దర్శి సాంబశివరావు, తాండ్ర నరసింహారావు, ఐఎన్టియుసి నాయకులు రాగం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు భూక్య రంగ ,ఎండీ నవాబ్, షాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రజల పట్టం కట్టారు

మాజీ రైతుబంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్ .

కారేపల్లి, జూన్ 4, ప్రజా జ్యోతి: అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపుతో తేటతెల్లం అయిందని సింగరేణి మండలం మాజీ మండల రైతుబంధు కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. మండల కేంద్రం కరేపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందన్నారు. 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేయడంతో పాటు, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని, అందుకే ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మన రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతోందని, ఆగస్టు 15 కానుకగా రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా శ్రీను నాయక్ పేర్కొన్నారు.

అంబరాన్నంటిన టిడిపి శ్రేణుల సంబరాలు

తిరుమలాయపాలెం, జూన్ 4, ప్రజా జ్యోతి :

ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం కూటమి ఘనవిజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాలతో పాటు పలు గ్రామాల్లో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలాల్లో ఏర్పాటు చేసిన విజయోత్సవాలలో పాలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ హాజరై కార్యకర్తలతో కలసి టపాసులు కాల్చి ప్రజలకు ఆనందం తో మిఠాయిలు

పంచారు. అవినీతి కర జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని అభివృద్ధి కారకులు లైన నారాచంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీకూటమికి పట్టం కట్టారని ఆయన అన్నారు. జగన్ చేసిన అవినీతి కరమైన పనులను వెలికి తీసి జైలుకి పంపిస్తామని కరుణాకర్ అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నామా ప్రసాద్, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్, కర్ణాటి అశ్వనీకుమార్, మల్లీడి రమేష్, ఆలశ్యం హరీష్, యడ్లపల్లి కార్తీక్, మల్లీడి నాగేశ్వరరావు, తుళ్లూరి భాస్కర్ రావు , గోవిందు ఎల్లయ్య, నామా ప్రభాకర్, మండలి వీరయ్య, రామావత్ శ్రీనివాస్ , వడ్డూరి వెంకన్న , ఉపేందర్ తెలుగుదేశం కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్

సత్తుపల్లి, జూన్ 4(ప్రజాజ్యోతి ఆర్ సి):

విజయోత్సవ ర్యాలీలో భాగంగా ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి అత్యధిక మెజారిటీ రావడంతో, ఆంధ్రాలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా పట్టణంలోని మంగళవారం కాంగ్రెస్ తెలుగుదేశం జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యుగంధర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు భారీగా పాల్గొన్నారు.

టిడిపి వెంటే ఆంధ్రప్రదేశ్ ఓటర్లు

–టిడిపి విజయం పట్ల సంబురాలు

ఇల్లందు, జూన్ 4, ప్రజాజ్యోతి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓటర్లు తెలుగుదేశం పార్టీ వెంటే ఉన్నారని టిడిపి ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందావత్ రమేష్ బాబులు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో టిడిపి భారీ విజయం

సాధించడంతో టిడిపి శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూటమితో కలిసి సుమారుగా 165 సీట్లు, పార్లమెంట్ ఎన్నికల్లో 21 స్థానాల్లో ఘనవిజయం సాధించడం సంతోషకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం ఒక చారిత్రకమైన విషయమని ఇందుకు తెలుగుదేశం పార్టీకి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషితో పని చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడును ఏనాడైతే జగన్మోహన్ రెడ్డి అక్రమంగా జైలుకు పంపాడో, ఆనాడే తెలుగుదేశం పార్టీ విజయం ఖరారు అయిందని తెలిపారు. అదే విధంగా సంవత్సరం ముందే నారా లోకేష్ ప్రజలను కలుస్తూ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం తిరుగుతూ చేసిన పాదయాత్రకు ఈరోజు జనాలు ఫలితాన్ని అందజేశారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓట్లు చీలనివ్వకుండా తనని తాను తగ్గించుకొని తెలుగుదేశం, బిజెపి పార్టీకి మధ్య వారధిగా ఉండి ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు కృషి చేసి ఎన్డీఏ కూటమి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్ళుల ముందుకు తీసుకెళ్తారని, అదేవిధంగా రానున్న రోజుల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీపై కూడా సమయాన్ని కేటాయిస్తూ తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి ,కారు నర్సన్న, దగ్గుల లింగయ్య, బాబు, ఎల్లయ్య, కొబ్బరి శివ, దేవరకొండ నవీన్, శ్రీవేద్, వినీత్, నాగుల్, శ్యామ్ మాస్టర్, శ్రీకాంత్, పవన్, రాంగోపాల్, మదన్, కొండల్ రెడ్డి, జె కె జానీ, రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ టిడిపిలో జోష్ నింపిన ఆంధ్ర ఫలితాలు

–కూటమి గెలుపుతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు..

భద్రాచలం,జూన్ 04, ప్రజా జ్యోతి

అన్ని సర్వేలను తలకిందులు చేస్తూ ఆంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో

తెలంగాణ తెలుగుదేశం కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొంది. గత నెల 13వ తారీకు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి అఖండ విజయాన్ని సాధించి అధికార వైసీపీని మట్టి కరిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేయడంతో భద్రాచలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు ఎస్కే అజీమ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు భవిష్యత్తుకి ఓటు వేశారని అందులో భాగంగానే కూటమి ఎవరు ఊహించని అద్భుత విజయాన్ని సాధించిందని అన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖున తెలుగువారి ఆత్మగౌరానికి ప్రత్యేకగా నిలిచిన నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంతో పాటు కేంద్రంలో కూడా కీలక భూమిక పోషించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల సైకో పాలనకు చరమగీతం పాడెందుకు టిడిపి జనసేన బిజెపి కూటమి రాజకీయ ఎత్తుగడలో భాగంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఐక్యంగా పనిచేసే తెలుగు వారి ఆత్మ గౌరవం నిలబెట్టారని ఈ విజయంతో ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కూడా సంబరాలు జరుపుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ చెట్టపాక మండల తెలుగుదేశం నాయకులు ముప్వ శ్రీనివాస్ భద్రాచలం తెలుగుదేశ శ్రేణులు పాల్గొన్నారు.

సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ

మహిళా చట్టాల అమలులో పాలకులు విఫలం

మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి

కొత్తగూడెం, జూన్ 4, ప్రజాజ్యోతి:

సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి అన్నారు. సిపిఐ అనుబంద భారత జాతీయ మహిళా

సమాఖ్య (ఎన్ఎఫ్ డబ్ల్యూ) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఉత్సవాలు జరిపారు. తొలుత సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సదస్సులో లక్ష్మి కుమారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొట్టమొదటిగా పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటి వరకు అలుపెరగని పోరాడం చేస్తోందన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని, మహిళలాకు ఎక్కడ అన్యాయం జరిగినా స్పందిస్తూ న్యాయం జరిగే వారు బాదిత మహిళలకు అండగా నిలుస్తోందన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యాయన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. బ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోస్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకురాల్లు మామిడాల ధనలక్ష్మి, కరిష రత్నకుమారి, మంద నిర్మల, మేదిని లక్ష్మి, దార్ల లక్ష్మి, ఎస్ కె. షాహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, ఎం.అనసూర్య, ఎం.విజయలక్ష్మి, ఎస్ కె. షమీమ్, కె.నాగమణి, బి.శాంతి, ప్రమీళ, సమ్మక్క, నిర్మల తదితరులు పాల్గొన్నారు

మండలంలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో సంబరాలు

కారేపల్లి, జూన్ 4, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద టిడిపి నేత విశ్వనాథపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొగ్గారపు ముఖర్జీ, గేటు కారేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సాయిన్ని సైదయ్య జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏపీలో టిడిపి అధినేత కూటమిల ఆధ్వర్యంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన క్రమంలో నేతలు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ విశ్వనాథపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మండెపూడి శ్రీనివాసరావు బొగ్గారపు ముఖర్జీ, సాయిని సైదయ్యలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నియంత పాలనకు స్వస్తి పలుకుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కై అనే ఆయుధంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతో సాధ్యమవుతుందని భావించిన అన్ని వర్గాల వారు టిడిపి కూటమికి బ్రహ్మరథం పట్టారన్నారు ప్రజలను ఇబ్బంది పెట్టిన మంత్రులు సైతం ఓడిపోయారని అన్నారు. అధికార మదంతో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో వ్యక్తిగత దూషణలతో చంద్రబాబును ఘోరంగా అవమానపరిచారని ఆ సందర్భంగా మరల ముఖ్యమంత్రిగా మాత్రమే ఈ సభలో అడుగుపెడతానని చంద్రబాబు శపదం చేశారని, నేడు ఆ శపదాన్ని నిజం చేస్తూ అత్యధిక స్థానాలలో విజయం త సాధించారన్నారు. తెలంగాణలో స్థానిక కారణాల వల్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన రామ సహాయం రఘురామరెడ్డికి మద్దతు తెలిపామని భారీ మెజారిటీతో గెలిచిన రామ సహాయం రఘురామారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

ఈ కార్యక్రమంలో నూకల మోహన్రావు, కంట గాని కమలాకర్, జక్కుల

కుమారస్వామి, కుసుమ నాగరాజు, సాయిని శ్రీకాంత్, రాకేష్, అంజయ్య, హలవత్ పండు, అక్కినపల్లి రవి, తాతా వేణు, జనసేన నాయకులు బానోత్ పండు, పొగాకు సాయి, వంశి తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారి యన్ సీతారాం రెడ్డి, బాలకృష్ణ, నవనీత, ఆసియా, ప్రసన్న పాల్గొన్నారు.

విత్తనాలు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు

ఏడిఏ ఎస్ విజయ చంద్ర

తిరుమలాయపాలెం, జూన్ 4, ప్రజా జ్యోతి :

విత్తనాలు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర తెలిపారు మంగళవారం మండల పరిధిలోని తిరుమలాయపాలెం, సుబ్లేడ్, దమ్మాయిగూడెం, పిండిప్రోలు, గ్రామాలలో ఉన్న విత్తన దుకాణాలను తనిఖీ చేసి డీలర్ల వద్ద స్టాక్ రిజిస్టర్లు, ఓ ఫామ్స్, ఇన్వాయిస్, కంపెనీ లైసెన్సులు, జీవోటీలు తనిఖీ చేశారు, డీలర్లు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని హెచ్చరించారు డీలర్లు రైతులకు విత్తనాలను ఎమ్మార్పీ కంటే ఎక్కువ కు అమ్మ కూడదని, అలా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమంలో

టిడిపి చరిత్రలో అతిపెద్ద విజయం

మండిపూడి శ్రీనివాసరావు.

కారేపల్లి, జూన్4, ప్రజా జ్యోతి:

అధికారంతో ప్రజలను హింసిస్తే అలాంటి అధికారం ఎక్కువ కాలం నిలబడదని నిరూపిస్తూ ఓటుతో ఆంధ్ర ప్రజలు జగన్ పాలనకు బుద్ధి చెప్పారని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం భారీ గెలుపు సాధించిన నేపథ్యంలో మంగళవారం సింగరేణి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన నివాసంలో మండేపూడి మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికలలో సుదీర్ఘ ఉత్కంఠం తర్వాత వెలువడిన ఫలితాలలో తెలుగుదేశం ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా సీట్లు సాధించడం సంతోషకరమైన విషయం అన్నారు. జగన్ అరాచక పాలనను అంతంచేసిన ఆంధ్ర ప్రజలందరికీ ఖమ్మం జిల్లా, సింగరేణి మండల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో టిఆర్ఎస్ నేతలు జగన్ మోహన్ రెడ్డికి మద్దతు పలుకుతూ ప్రసంగాలు చేశారని

తెలంగాణలో టిఆర్ఎస్ ను, ఆంధ్రాలో వైసీపీను ప్రజలు చీత్కరించి ఇద్దరి తెరవెనుక స్నేహాన్ని బయటపెట్టారన్నారు. కూటమితో తెలుగుదేశం రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన మంత్రులు సైతం ఓడిపోయారని అన్నారు. అధికార మదంతో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో వ్యక్తిగత దూషణలతో చంద్రబాబును ఘోరంగా అవమానపరిచారని ఆ సందర్భంగా మరల ముఖ్యమంత్రిగా మాత్రమే ఈ సభలో అడుగుపెడతానని చంద్రబాబు శపదం చేశారని, నేడు ఆ శపదాన్ని నిజం చేస్తూ అత్యధిక స్థానాలలో విజయం సాధించారన్నారు. తెలంగాణలో స్థానిక కారణాల వల్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన రామ సహాయం రఘురామరెడ్డికి మద్దతు తెలిపామని భారీ మెజారిటీతో గెలిచిన రామ సహాయం రఘురామారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యదర్శులు దుగ్గినపూడి కొండలరావు, చిన్ని శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కొత్త వెంకట్, జిల్లా తెలుగు యువత నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు, సింగరేణి మండలం గ్రామ శాఖల బాధ్యులు, కార్యకర్తలు, సింగరేణి మండల జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి షాక్ఇచ్చిన బిజెపి

బిజెపి గెలుపుతో సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్

తిరుమలాయపాలెం, జూన్ 4, ప్రజా జ్యోతి :

రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులకు అఖండ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు అదేవిధంగా దేశంలో బిజెపి గెలుపుకు సహకరించిన బీజేపీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు, ఓటర్ దేవుళ్ళ కు పాదాభివందనాలు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు మంగళవారం మండల పరిధిలోని

కాకరవాయి పైనంపల్లి సోలిపురం రాజారాం ఆయా గ్రామాల్లో బిజెపి శ్రేణులు బాణాసంచి పేల్చి మిఠాయిలు పంచుకొని ఉత్సవంగా గడిపారు ఈ సందర్భంగా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి సొంత జిల్లా లో బీజేపీ అభ్యర్థి డి కె అరుణ దెబ్బకు కాంగ్రెస్ కథం, తక్కువ మెజారిటీ తో బీజేపీ విజయం సాధించడం తో రాష్ట్రంలోనే హాట్ టాపిక్ గా మారుతోంది వరుసగా మొన్న ఎమ్మెల్సీ గా బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి సొంతం చేసుకోగా ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలల్లో బీజేపీ అభ్యర్థుల విజయ ఢంకా మోగింది. దేశంలో బిజెపి మళ్ళీ విజయ ఢంకా మోగించి మరో సారి మోడీ ప్రధాని అయ్యేందుకు సహకరించిన బీజేపీ నాయకులు, కార్యకర్తల, ఓటర్ దేవుళ్ళకు కృతజ్ఞత లు తెలిపారు దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలు కలిసి బీజేపీ ని ఓడించడానికి కూటమిగా ఏర్పడి ఎన్ని కుట్రలు పన్నినా ఎన్ని విశ్వ ప్రయత్నాలు చేసిన న్యాయం మా వైపు ఉంది కాబట్టే దేవుడు ఈ దేశానికి పట్టిన చీడ పీడలు తొలగించేందుకు మళ్ళీ బీజేపీ కి అధికారం కల్పించాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు అధికారంలో ఉండి బీజేపీ నీ ఓడించాలని విశ్వ ప్రయత్నాలు చేశారు ధర్మం ముందు అధర్మం నిలువలేదు అని అన్నారు వచ్చే ఎన్నికలల్లో బిజెపికి ప్రజలు తెలంగాణ లో అధికారం కట్టబెడతారని బీజేపీ జెండా పాతూ తామని అన్నారు దేశవ్యాప్తంగా ప్రజలు భారతీయ జనతా పార్టీ మీద నమ్మకం తో దేశ భద్రత కేవలం బీజేపీ కే సాధ్యమని నమ్మకంతో ఓటువేసి ఓటర్ దేవుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవీన్,రాజు, మధుకర్, వెంకన్న, పరుశురాం, ఉపేందర్, జనార్ధన్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి జూన్ 4 ప్రజా జ్యోతి ఆర్. సి:

పార్లమెంటు ఎలక్షన్ కౌంటింగ్ నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం కౌంటింగ్ కేంద్రం వద్దకు వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన రామ సహాయం రఘురామరెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో 50వేలు పైన మెజార్టీతో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే 69,706 మెజారిటీ తెప్పించడం గొప్ప విషయమని మంచి మెజారిటీతో గెలిపించినందుకు రఘురామిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపిన వారిలో టీఎస్ టి డబ్ల్యూ ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) నరసింహారావు తదితరులున్నారు.



ఎపి ప్రజల విస్పష్ట తీర్పు

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు ఈడ్చి అవతల పడేశారు. 175 అసెంబ్లీ సీట్లకు గాను తాజా సమాచారం మేరకు టిడిపి 136 సీట్లను గెల్చుకోబోతున్నది. ఇకపోతే పోటీచేసిన 21 స్థానాల్లో అఖండ విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించింది. బిజెపి 7 సీట్లను గెల్చుకుంది. దీంతో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించగా వైకాపా పదిసీట్ల వద్దే ఆగిపోయింది. కుప్పంలో చంద్రబాబు, పులివెందులలో జగన్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్, తదితరులు విజయం సాధించారు.టిడిపి ప్రముఖులంతా విజయం సాధించారు.

నేరుగా ప్రజలకు డబ్బుల పందేరం చేసి, విజయంపై ధీమాగా ఉన్న జగన్‌ను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. అభివృద్ధిని విస్మరించి, అప్పులు చేసి పంచడమే అభివృద్ధి నినాదంగా వెళ్లిన వైకాపాకు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ క్రమంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేయగా కొత్త సిఎంగా చంద్రబాబు 9న అమరావతిలోనే ప్రమాణం చేయబోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటుపై జనసేనాని పవన్ కళ్యాణ్‌తో కలసి చర్చించనున్నారు. ఎపిలో అవినీతి, అక్రమాలతో పాటు,

రాక్షసకాండ సాగించిన వైకాపాను గట్టిగా బుద్ధి చెప్పారు. అధికారానికి పనికిరావని తీర్పు చెప్పారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి 25కు 21 స్థానాల్లో విజయం సాధించే దిశగా ఉంది. వైకాపా కేవలం 4 సీట్లకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో గత ఐదేళ్లు సాగించిన అరాచక పాలనకు వైకాపా మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీ దారుణ ఓటమి మూటగట్టుకుంది. కౌంటింగ్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ తెదేపా నేతృత్వంలోని కూటమికి కనీస స్థాయి పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం గమనార్హం. ఆ హోదా రావాలంటే 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందాలి. కానీ వైకాపా మాత్రం.. 8-10 సీట్లకే పరిమితమైంది. వార్ వన్ సైడ్' అన్నట్లుగా కూటమి దుమ్ములేపింది. జగన్ నియంతృత్వ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతూ.. కూటమికి ఘన విజయం కట్టబెట్టారు. ఇప్పటికే 117 స్థానాల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థులు.. మరో 17 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. వైకాపా కంటే మెరుగ్గా జనసేన సొంతంగానే 21 స్థానాల్లో గెలుపొందింది. మొదటినుంచి ఫలితాల సరళి చూసి వైకాపాకు ప్రతిపక్ష హోదా అయినా దక్కుతుందా? అని రాజకీయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తం కాగా.. చివరకు అదే నిజమైంది. ఇకపోతే ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది.

ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది. శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందులలో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలూరులో వైసీపీ గెలుపొందింది. చిత్తూరు జిల్లాలోని తంబళపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మంత్రులంతా ఓటమి చెందారు. జగన్ మాత్రమే పులివెందులలో విజయం సాధించారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు
కేసీఆర్ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్,జూన్4:ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఘన విజయం సాధించిన టీడీపీ-నసేన కూటమికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారిక వైసీపీ పార్టీకి ప్రజలు భారీ షాకిచ్చారు. 175 స్థానాలకు 175 స్థానాల్లో గెలుస్తామన్న వైఎస్ జగన్ అంచనాలను తలకిందులు చేస్తూ టీడీపీ కూటమికి పట్టం కట్టారు. టీడీపీ కూటమి 164 సీట్లలో గెలుపొందగా.. వైసీపీ కేవలం 10 సీట్లలోనే ఆధిక్యంలో ఉంది. కాగా, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమిని అంగీకరించిన వైఎస్ జగన్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపించారు.

హస్తం హవాలో.. కారు బేజారు..!

బాలరాముడి వైపే మహబూబాబాద్ ఓటర్లు

-349028 ఓట్ల మెజార్టీతో గెలుపు

-612350 ఓట్లు సాధించిన బలరాం నాయక్

-263322 ఓట్లకే పరిమితమైన బిఆర్ఎస్

-110341 ఓట్లతో పెరిగిన బీజేపీ బలం

-అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే తగ్గిన ఓట్లు

-బలరాం నాయక్ కు పెరిగిన మెజార్టీ

-ఇల్లందులో 59359 ఓట్ల అధిక్యతలో కాంగ్రెస్ అభ్యర్థి

-ప్రతి రౌండ్ లో బలరాముడిదే హవా...!

ఇల్లందు, జూన్ 4, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో, ఆ పార్టీ బలం భారీగానే పెరిగిందనే చెప్పొచ్చు. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం హవాలో కారు బేజారు అయింది. మహబూబాబాద్ ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి బలరాముడి వైపే మొగ్గు చూపారు. పార్లమెంట్ పరిధిలో పోలైన ఓట్లలో పోలిక బలరాం నాయక్ కు 612350 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితకు 263322 ఓట్లు రావడంతో 349028 ఓట్ల భారీ మెజార్టీతో బలరాం నాయక్ ఘన విజయం సాధించారు. ప్రతి రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధిక్యత కనబరుచుతూ రావడం జరిగింది. దీంతో రెండు రౌండ్లు పూర్తికాకముందే బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవిత కౌంటింగ్ సెంటర్ నుండి వెనుతిరిగారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 219569 ఓట్లకు 174425 ఓట్లు పోల్ కావడంతో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 109171 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని బానోత్ హరిప్రియ నాయక్ కు 51682 ఓట్లు రాగా, కోరంకు

57309 ఓట్ల మెజారిటీ వచ్చింది. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో 225097 ఓట్లకు గాను 158813 ఓట్లు పోల్ కాగా, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు 92957 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితకు 33598 ఓట్లు రావడంతో 59359 ఓట్ల మెజార్టీ బలరాం నాయక్ వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలిస్తే ఓటింగ్ తగ్గినప్పటికీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మెజార్టీ పెరిగింది. అంతేకాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ 51862 ఓట్లు సాధించగా, పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి కేవలం 33598 ఓట్లకే పరిమితమైంది. ముఖ్యంగా గత అసెంబ్లీ, 2019 పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి భారీగానే ఓట్లను సాధించడం జరిగింది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో అప్పటి బిజెపి అభ్యర్థికి 25487 ఓట్లు రాగా, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ నుండి బిజెపి అభ్యర్థికి 2546 ఓట్లు వచ్చాయి. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు

ఊహించిన విధంగా 110341 ఓట్లను ఆ పార్టీ అభ్యర్థి సీతారాం నాయక్ సాధించడం విశేషం. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని మహబూబాబాద్, ఇల్లందు, పినపాక, నర్సంపేట, డోర్నకల్, ములుగు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉండడం, భద్రాచలం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు విజయం సాధించగా, రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరకుండానే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సమావేశాల్లో పాల్గొనడం జరిగింది. తదనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా కాంగ్రెస్ అధిష్టానం మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడంతో తుమ్మల రాజకీయ చతురత నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు భారీ మెజార్టీ రావడం జరిగిందని ఇల్లందులో జోరుగా చర్చ జరుగుతుంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ లో అప్పటి బిఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితకు 462109 ఓట్లు, అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు 315446 ఓట్లు రావడంతో 146663 ఓట్లతో కవిత విజయం సాధించడం జరిగింది. గత ఎన్నికల కంటే ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు 349028 ఓట్ల మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చిన మెజార్టీ కంటే బిఆర్ఎస్ అభ్యర్థినికి వచ్చిన ఓట్లు తక్కువగా ఉండడం గమనార్హం. ఇదే తరహాలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 57309 ఓట్ల మెజార్టీ రాగా, బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి భానోత్ హరిప్రియ కు 51862 ఓట్లు వచ్చాయి. దీంతో మహబూబాబాద్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ఓటు వేసి గెలిపించినందుకు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

నన్ను ఓడించాలని కుట్ర చేస్తే...
కేసీఆర్ అడ్రస్ గల్లంతైంది

మొదటిపేజీ తరువాయి..

జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవాతోనే తనకు ఇంతటి మెజారిటీ దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడి ఆ పార్టీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం బండి సంజయ్ ఎస్సారార్ కళాశాల వద్దకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.. ఆయనేమన్నారంటే... కరీంనగర్ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా ధన్యవాదాలు. తొలిసారి నన్ను 89 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపిస్తే... ఈసారి అంతకంటే అత్యధిక భారీ మెజారిటీ ఇచ్చి నాపై నమ్మకం ఉంచి మరోసా మీకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు మీ అందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇది ప్రజా విజయం... ఈ విజయం బీజేపీ కార్యకర్తలకే అంకితం. మోదీగారి అద్భుతమైన పాలనను గుర్తించి ప్రజలు కట్టబెట్టిన విజయమిది. కరీంనగర్ సహా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలనే లక్ష్యంతో నాకు భారీ మెజారిటీ అందించారు. తెలంగాణ అంతటా మోదీ హవా కొనసాగింది. లేకుంటే ఇంతటి విజయం సాధ్యమయ్యేది కాదు...

ఇతర పార్టీలు ఎన్నికల సందర్భంలో అనేక తప్పుడు ప్రచారాలు చేసినా,కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా, తమవాడిగా భావించి ఆదరించి ఓటేసినందుకు అందరికీ పాదాభివందనాలు. కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా. ఈ విజయం కరీంనగర్ ప్రజలకు, కార్యకర్తలకు, మోదీకి అంకితం. గత 3 నెలలుగా కార్యకర్తలు అన్నీ వదులుకుని శ్రమించి నా గెలుపు కోసం పనిచేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నేను పోరాడిన తీరు, కరోనా టైంలో సేవ చేసిన తీరు. పాదయాత్రతోసహా ప్రజాహిత యాత్ర చేసిన తీరును గమనించి ఆదరించినందుకు సంతోషంగా ఉంది.

రాబోయే రోజుల్లోనూ అదే పంథాను కొనసాగిస్తూ ప్రజల పక్షాన ఉంటా. తెలంగాణ ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలుసహా హామీలన్నీ అమలు చేయించేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల పక్షాన ముందుండి కొట్లాడతాం. కాంగ్రెస్ మెడలు వంచైనా సరే హామీలను అమలు చేయిస్తాం.. అందుకోసం ప్రజల పక్షాన ఉద్రుత ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నాం. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా....మీరు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.. 6 నెలలు దాటింది. మరో 3 నెలలు టైమిస్తున్నాం...ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీలతోసహా హామీలన్నీ అమలు చేసి తీరాలి. లేనిపక్షంలో ప్రజలందరినీ ఏకం చేస్తాం... తెగించి కొట్లాడతాం. కాంగ్రెస్ సంగతి చూస్తాం.

మా లక్ష్యం నెరవేరింది. బండి సంజయ్ కు ఓటేస్తే... ఆయన మోదీకి ఓటేస్తారని నమ్మకంతో గెలిపించారు. తద్వారా నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నరు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గతంకంటే ఎక్కువ నిధులు తీసుకొస్తా. మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తా.

కరీంనగర్ లో ఒక వర్గం మళ్లీ ఒక్కటై నన్ను ఓడించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వాళ్ల ఓట్ల కోసం కక్కుర్తి పడ్డారు. కేసీఆర్ సైతం కరీంనగర్ కు వచ్చి ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. చివరకు ఏమైంది? కేసీఆర్ అడ్రస్ గల్లంతు చేశారు. కేసీఆర్ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక మెజారిటీ తనకు కట్టబెట్టి కరీంనగర్ ప్రజలు ఓటు బ్యాంకు దమ్మేదో చూపెట్టారు. దయచేసి ముస్లిం వర్గం ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిమ్ముల్ని ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. దయచేసి అన్ని వర్గాలను సమానంగా చూడాలన్నదే తన అభిమతం. నా వర్గాన్ని తక్కువ చేస్తే అంతు చూస్తాం... రాబోయే రోజుల్లో రాబోయేది మోదీ రాజ్యమే. రామరాజ్యమే.

రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని ఇండీ కూటమి దేశవ్యాప్తంగా విష ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులను గురిచేసింది. ఇంటికో లక్ష రూపాయలు అకౌంట్లో వేస్తామంటూ సాధ్యంకాని హామీలు గుప్పించి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసింది వాళ్లకు దేశం ఎటుపోయినా సంబంధం లేదు... రాజకీయ లబ్ది కోసం ఎన్నడూ చేయనన్ని కుట్రలు చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. దక్షిణ భారతం, ఉత్తర భారతం అంటూ దేశాన్ని చీల్చేందుకు కూడా వెనుకాడలేదు.. వీటితో ప్రజలు అయోమయానికి గురయ్యారు. లేకుంటే ఎన్డీఏకు 4 వందల సీట్లు వచ్చేవి. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు వాస్తవాలు గ్రహించి బీజేపీకి అత్యధిక సీట్లు కట్టబెట్టారు. అని అన్నారు

కుప్పకూలిన స్టాక్ మార్కెట్..

మొదటిపేజీ తరువాయి..

టీసీఎస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్, సన్ ఫార్మా షేర్లులు మాత్రం లాభాల్లో ముగిశాయి. ఇక ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్‌బీఐ, పవర్ గ్రిడ్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ఎక్కువగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తారని ప్రజలు చూస్తున్నారు. అదే సమయంలో స్టాక్ మార్కెట్ కూడా పుంజుకుంది. ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో పుంజుకుంది. చాలా మంది పెట్టుబడిదారులు లాభాల ముఖం చూసేందుకు డబ్బును కుమ్మరించారు. అయితే ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే స్టాక్ మార్కెట్‌లో అల్లకల్లోలం ఏర్పడింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. ఉదయం ఏడు గంటలకు మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ పతనమైంది. 15 నిమిషాల్లోనే మార్కెట్ నుంచి 14 లక్షల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయి. తాజా వార్తల ప్రకారం స్టాక్ మార్కెట్ లో 21 లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఎన్నికల తర్వాత స్టాక్ మార్కెట్ మందగించిన చోట ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత స్టాక్ మార్కెట్ పుంజుకుంటుంది. జూన్ 1న చివరి రౌండ్ పోలింగ్‌లో ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. ఇక ఎగ్జిట్ పోల్ ప్రివ్యూ చూసిన తర్వాత సెన్సెక్స్-నిఫ్టీ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. సెన్సెక్స్ సూచీ 76,000 దాటింది. నిఫ్టీ కూడా 23 వేల మార్క్‌ను దాటింది. అయితే ఈరోజు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే అందుకు పూర్తి విరుద్ధమైన చిత్రం కనిపించింది. మంగళవారం ఉదయం స్టాక్ మార్కెట్ ప్రారంభం కాగానే సెన్సెక్స్ సూచీ 2100 పాయింట్లు పడిపోయింది. కొద్దిసేపటికే ఇండెక్స్ 2700 పాయింట్లు పడిపోయింది. మరోవైపు నిఫ్టీ ఇండెక్స్ కూడా 22,450 దిగువకు పడిపోయింది. ఉదయం 11 గంటలకు సెన్సెక్స్

4100 పాయింట్లు పతనమైంది. నిఫ్టీ కూడా 22,100 పాయింట్లకు పడిపోయింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, ఆర్ఐఎల్, ఐసిఐసిఐ బ్యాంక్ దాదాపు 11 శాతం పడిపోయాయి. కాగా .. మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5,000 పాయింట్లకు పైగా క్షీణించింది.ఒక అంచనా ప్రకారం, ఈరోజు మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40 లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5000 పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతిపెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే ఈరోజు ప్రారంభమైన పతనం ఎంతకాలం కొనసాగుతుందో కచ్చితంగా చెప్పలేం. ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లపాటు సుస్థిరమైన పాలన అందించగలదని భరోసా ఇచ్చిన తర్వాత మార్కెట్ రికవరీ కనిపిస్తోంది.

ఈ గత స్టాక్ మార్కెట్ క్రాష్ అయిన సంఘటనలు:

1992: హర్షద్ మెహతా కుంభకోణం: స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ గా పేరుగాంచిన హర్షద్ మెహతా స్టాక్, ఆర్థిక అవకతవకలు 1992లో వెలుగులోకి వచ్చాయి. ఆ ఒక్క ఏడాదిలో సెన్సెక్స్ 50 శాత పాయింట్లకు పైగా పతనమైంది. ఆ కాలంలో ఇన్వెస్టర్లు రూ.4,000 కోట్లు నష్టపోయారు.

2008: %ఖూ% ఆర్థిక సంక్షోభం: యునైటెడ్ స్టేట్స్‌లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతదేశం మినహాయింపు కాదు. జనవరి 21, సోమవారం ఒక్కరోజే సెన్సెక్స్ దాదాపు ఒకటిన్నర వేల పాయింట్లు పడిపోయింది. 20,000 పాయింట్లకు పైగా స్థాయిలో ఉన్న సెన్సెక్స్.. ఆ ఏడాది చివర్లో 10,000 పాయింట్ల దిగువకు పడిపోయింది.

2015-2016: డీమోనిటైజేషన్, గ్లోబల్ ఫినామినేన్: 2015, 2016లో భారతదేశ సెన్సెక్స్ 30 శాతంకి పైగా తగ్గుదల కనిపించింది. తొలుత కొన్ని అంతర్జాతీయ పరిణామాలు స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. చైనా తన కరెన్సీ యువాన్ విలువను తగ్గించింది. యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలగాలని బ్రిటన్ నిర్ణయించింది. ఈ రెండు పరిణామాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతేకాకుండా, చమురు ధరలు పడిపోవడం, గ్రీస్ రుణ సంక్షోభం కూడా గాయానికి తోడయ్యాయి. బ్యాంకుల నిరర్థక ఆస్తుల పెరుగుదల, ఇతర ఆర్థిక సంక్షోభాలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. 2016లో ప్రభుత్వం తీసుకున్న డీమోనిటైజేషన్ చర్య భారత ఆర్థిక మార్కెట్‌ను మరెక్కడా లేని విధంగా కదిలించింది. నవంబర్ 2016 నెలలో సెన్సెక్స్, నిఫ్టీ నాలుగు రోజుల్లో 4% పెరిగాయి. 6 శాతం క్షీణించింది.

బెంగాల్‌లో మమతా బెనర్జీదే హవా

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో మొత్తం 42 లోక్ సభ స్థానాలు ఉండగా.. అందులో 32 సీట్లల్లో టీఎంసీ లీడ్‌లో ఉన్నది. బీజేపీ 9 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ కూటమి ఒక్క స్థానంలో ముందంజలో ఉన్నది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ బీజేపీ హవా కనిపిస్తున్న ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ మాత్రం కమలదళానికి అడ్డుకట్ట వేశారు. అసెంబ్లీ ఎన్నికల్లోలాగే పార్లమెంటు ఎన్నికల్లోనూ తృణమూల్ కాంగ్రెస్ సత్తా చాటుతున్నది. 2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వందిమాగదుల శక్తిని ఒడ్డింది. కేంద్రమంత్రులంతా క్యూ కట్టి మరీ బెంగాల్‌లో ప్రచారం చేశారు. కానీ, దీదీని తట్టుకోలేకపోయారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అంతకు ముందు కంటే ఒక్క సీటు కూడా తగ్గకుండా పైపెచ్చు మరో సీటు పెంచుకుని టీఎంసీ బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్నికల అనంతరం, రాష్ట్రంలో అల్లర్లు రేగాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందు సందేశ్‌కాలి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇది టీఎంసీని దెబ్బతీస్తుందని అనుకున్నారు. కానీ, ఆ తర్వాత ఘటన గురించి భిన్నమైన వాస్తవాలు ముందుకు వచ్చాయి. దీదీ ఎప్పటిలాగే తన హవాను కొనసాగించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ టీఎంసీ తన మార్క్ రిజల్ట్‌ను తెచ్చుకునే అవకాశాలు ఉన్నట్టు ఫలితాల సరళి ద్వారా తెలుస్తున్నది. దీంతో ఫైర్ బ్రాండ్ దీదీని అడ్డుకోవడం అంత సులువు కాదని, స్టేట్ అయినా.. సెంట్రల్ అయినా ఆమె జైత్రయాత్ర కొనసాగిస్తారనే అంచనాలు వస్తున్నాయి.